Regd. No. H 18

విడి ప్రతి 30 పైసలు

శుక్రవారం 13-4-73

"ఆల్‌విటాల్"

నరముల పటుత్వము, రక్తపుష్టి, శీఘ్రశక్తి కలిగించి నూతన తేజస్సు నొసంగును.

220 మి. లీ. రూ. 5-90 లు

450 మి. లీ. రూ. 10-90 లు

అన్ని మందులషాపులలోను దొరకును.

కోరినవారికి కేటలాగు ఉచితం

వి. యస్. ఫార్మా,

రాయాజీవీధి - నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరి వెంకట్రామానాయుడుంగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 14

13-4-73 తేది శుక్రవారంనుండి

ఉదయం ఆటతో ప్రారంభం

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

DASTAAN

దాస్తాన్ (హిందీ)

దిలీప్ కుమార్ ద్విపాత్రాభినయం

ప్రత్యేక ఆకర్షణ కలిగిన మనస్తత్వాలుగల నలుగురి జీవితాలకథ.

(కలర్)

బ్రహ్మంగారి ప్రవేశంతో కొత్తమలుపు

శాసనసభ రద్దుకేక కాంగ్రెస్‌వాదులను దగ్గరకు తెస్తున్నది!

(మా హైదరాబాదు విలేఖరి)

రాష్ట్ర రాజకీయాలలో కొత్తమలుపు కనపడుతోంది. కాంగ్రెసు వాదులలో వేర్పాటు సమస్యపై కలిగిన వైమనస్యాన్ని తొలగించి అందరినీ కూడగట్టుకొని రావడానికి కృషి ప్రారంభమైంది. ఆ కారణం చేతనే రాజమండ్రిలో జరిగిన జై ఆంధ్ర ఫ్రంటు కార్యక్రమం జనాన్ని కదల్చలేక పోయింది. ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి జరిగిన ప్రజా ఉద్యమం కాంగ్రెసువాదుల పత్తాసు లేకపోతే ఇంక తీవ్రత పొందేది కాదని మరోసారి తేలిపోయింది.

రాష్ట్ర సమస్యలను పరిష్కరించడానికి సంప్రతింపులకు, మంతనాలకు రాజధాని నగరం కేంద్రమయితే; కాంగ్రెసేతర వర్గాల ఆంధ్రప్రాంతంలోనే కార్యక్రమాలు నిర్ణయించుకుంటున్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి కాంగ్రెసు వాదులంతా బయటికివచ్చి డి. ఎం. కె. వంటి ప్రత్యేక పార్టీ నిర్మించాలని చెప్పతూవచ్చిన నాయకులు రాజమండ్రిలో సమావేశం జరిగే నాటికి వేరేపార్టీ కాకుండా "యునైటెడ్ ఫ్రంటు"ను నిర్మించడానికే నిర్ణయించుకున్నారు. ఎందుకంటే కాంగ్రెసు వారి సంసారం చెడగొట్టాలనే యీ మొనగాళ్ల తాపత్రయం. జూపూడిగాని, కొమరగిరిగాని జనసంఘం వదలరు; నిర్గుణ, నిరాకార స్వరూపమైన ఆంధ్ర ప్రజాపార్టీని తెన్నేటి వదలరు; పాతకాంగ్రెసువారు తావినాడో ఒడపోయిన కళాసులవలె స్వతంత్రులయారు; వారి నాయకుడు శ్రీ సంజీవరెడ్డి మీన మేషాలు లెక్కపెడుతూ డోలాయమానచిత్తుడై వున్నాడు; మిగిలింది స్వతంత్రపార్టీ - లచ్చన్న ఎక్కడ దూకమన్నా సిద్ధమేకాని జాగర్లమూడి ప్రభృతులు "పార్టీత్యాగులు" వైరాగులు కావడానికి సిద్ధంకారు. తక్కుంగల సోషలిస్టు నాయకులు తుమ్మల మొదలయినవారు తూకంలేని నాయకులు. అసలు లేవదీసుకొనివచ్చి వేరింటి కాపురం పెట్టాలనుకున్న కాంగ్రెసువారు-కనీసం బి. వి. సుబ్బారెడ్డి అయినా రాకపోయేసరికి కొత్తపార్టీ ఆలోచన సాగలేదు.

అందుకనే లచ్చన్నకు ప్రీతికరమయిన యునైటెడ్ ఫ్రంటు స్థాపనకే రాజమండ్రి నిర్ణయం. ఎందుకంటే ఈ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో ఎవరున్నదీ, ఎవరు పోయినదీ కొంతకాలంపోయేసరికి పట్టించుకొనే వారుండరు- చివరకు మిగిలేది ప్రముఖోర్లు, లచ్చన్న మాత్రమే. ఏ కారణంచేతనైనా ప్రజా నాయకుడుగా ఆయన ప్రకటనలు ప్రచురించాలనే ప్రతి కలకు "మాతృమూర్తి" తో దాకంపే వేరుగా ఒకపదవిగా జరిపి వుంటుంది. కారణం లచ్చన్న పెట్టిన ప్రజంటులు అయనకు తప్ప ఇంతవరకూ ఎవరికీ ఉపయోగపడలేదు.

జనసంఘం మాత్రం దీనిని చక్కగా వినియోగపర్చుకోవాలనుకుంటున్నది ఆర్. ఎస్. ఎస్. కు నూతరరూపంగా జై ఆంధ్ర వాలంటీర్ల దళాలను తయారుచేయడానికి శ్రీ జూపూడి అంకురారోపణ చేశారు. రాష్ట్రీయ స్వయంసేవకులే నిక్కుగా రిపోతున్నారు; కాని "జై ఆంధ్ర" యువదళాలకి ఆత్మరక్షణకు శర్ఫీసు ఇస్తారట; అంటే దాని అర్థం ఏమిటో?

* * *

ఇది ఇలాగవుండగా రాజధానిలో ఈవారమంతా సమైక్యతావాదుల సందడంతోనే నిండిపోయింది. విశాఖపట్టణంలోనే సమైక్య ఆంధ్రప్రదేశ్‌నే తాను వాంఛిస్తున్నానని చెప్పి హైదరాబాదు చేరాడు శ్రీ బ్రహ్మానందరెడ్డి. సుమారు వారంరోజులు యిక్కడవుండి వేర్పాటువాదులను, సమైక్యతావాదులను కల్సుకొని చర్చించారు.

ఉభయప్రాంతాలనుండి ఆయన మనుష్యులు కానివారు అందరూ మూగారు. సంజీవరెడ్డి, సంజీవయ్యలనుకూడా "నావాళ్ళు"గా చెప్పుకొనేవారు ఇరువురూ కాలక్రమేణా జారిపోయారు. సంవత్సరంన్నర క్రిందనే ముఖ్యమంత్రిత్వానికి రాజీనామా చేయకుండే నైతేనేమి, ఏ రోజు కారణంచేతనైతేనేమి బ్రహ్మంగారి శిష్యకూటమి ఇంకా చెదిరిపోకుండా నిల్చేవుంది. జిల్లాపరిషత్తు పంచాయితీ సమితీ నాలాలను పి. వి. రద్దు చేయాలనుకున్నా, కేంద్ర నాయకులచేత చక్రాయుధం ప్రయోగించి చేసి దానిని ఆపు చేశారుకదా! మూకుమ్మడిగా వారంతా వేర్పాటువాదులు కావడానికి పి. వి. వ్యతిరేకతే కారణం. పి. వి. పోవడంతోపాటు మళ్లీ చేదనుచూచుకొని తమవైఖరి మార్చుకోవడానికి వారు సిద్ధమేనని యీ వారం రోజులుగా జరిగిన సమాలోచనలు తెలియచేస్తున్నాయి. చాలామంది బ్రహ్మానందరెడ్డిని చూచారు.

—తరువాయి 5 వ పేజీలో




ఫ్రంటు పెట్టారు!




మలుపు తిప్పారు!

పట్టాలుతప్పిన సర్కార్ ఎక్స్‌ప్రెస్!



11 తేది రాత్రి నెల్లూరుకు 6 మైళ్ళలో పట్టాలు తప్పిన మద్రాసు-కాకినాడ సర్కార్ ఎక్స్‌ప్రెస్



ప్రమాదంలో రైలుపట్టా ఎట్లా తుంట అయిపోయిందో పైచిత్రంలో చూడండి

(ప్రమాదం వార్త 4వ పేజీలో)

శ్రీ రామకృష్ణ యాత్రాస్పెషల్ సర్వీస్

7/21 రంగనాయకులపేట - నెల్లూరు.

ఫోన్ నెం. 922

నేపాల్, కాశ్మీరులతోటి సంపూర్ణ ఉత్తరదేశ రైలు యాత్ర

70 రోజులు - మంచివసతులతో - అనేక దివ్యక్షేత్రములు. 5-5-73 తేదీయందు నెల్లూరునుండి బయలుదేరును. ఈ యాత్రకై మంచి వసతులుగల ఒక 3 వ తరగతి టూరిస్టుక్యారేజి, ఒక 3 టైర్ స్లీపర్‌కోచ్, ఒకఫస్టుక్లాస్ క్యారేజీలను ఏర్పాటు చేసియున్నాము. ఈ యాత్రలో మీ ఇంటిలోవలె సర్వసౌకర్యములు కావలయునంటే ఈ యాత్రాస్పెషల్‌లోనే యాత్రచేయండి.

విదేశయాత్ర: త్వరలో బయలుదేరనున్న మా 2-వ సిలోన్ యాత్రకు; సింగపూర్, జపాన్. హాంగ్‌కాంగ్, వగైరా యాత్రలకు మాతో సంప్రదించండి. వివరములకు పై అడ్రసు వారికి వ్రాయండి.

బలాదిలేహ్యం

నరముల బలహీనత, నిస్త్రాణ, గుండెదడ, బ్లెడ్ ప్రెషరు మొ॥ పోగొట్టి, బలము రక్తవృద్ధి, వీర్యవృద్ధిని కలిగించును
400 గ్రాముల సీసా రు 11-25 లు
200 గ్రాముల సీసా రు 6-00 లు
అన్ని మందుల షాపులలో దొరకును

జనార్దన ఆయుర్వేద నిలయం
కలువాయ (పోస్టు), నెల్లూరు (జిల్లా

ఎల్లాయపాళెం గ్రామపంచాయతి

టెండరు నోటీసు

ఎల్లాయపాళెం గ్రామపంచాయతీకి ఈ క్రింద తెలిపిన వస్తువులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 24-4-73 తేదీ సాయంకాలం 3 గంటలకు ఈ క్రింది సంతకముదారు దేగాని వారి అనుమతి పొందినవారిచే గాని తీసుకొనబడును అదే రోజు సాయంత్రం 3-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును మిగిలిన వివరము ఆఫీసు పనివేయు వేళలలో తెలిసికొనవచ్చును.

వస్తువుల వివరములు: (1) 14 లీటర్ల మారిటి హ్యాండ్ ఆపరేటెడ్ స్ప్రేయరు 1-టి. ధరావత్తు రూ. 80 లు.

( ) రెండు బకెల స్పేరు పార్టుసు: 6 స్ప్రేయర్లు.

ఎ. ఎ. సుబ్బయ్య,
కార్యనిర్వాహణాధికారి,
ఎల్లాయపాళెం గ్రామ పంచాయతి.

పంచాయతిసమితి-కోవూరు

టెండరునోటీసు

కోవూరు పంచాయతిసమితిలోని ఈ దిగువ పేర్కొనబడిన కాంపోజిట్టు పోగ్రాము స్కూలులకు పాత్రసామానులు (విలువ రూ 1500/-లు) సరఫరా చేయుటకు సీలు వేసిన టెండర్లు 25-4-73 తేది సాయంకాలము గం. 4-00 లకు కోవూరు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే స్వీకరించబడును

టెండరుఫారము మరియు సప్లయి చేయవలసిన పాత్రసామాన్ల వివరములు పోస్టుద్వారా గాని స్వయముగా గాని కోవూరు పంచాయతిసమితి కార్యాలయములో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరువారి వద్దనుండి ఆఫీసు పనిచేయుకాలములో పొందవచ్చును.

టెండరు 25 4-73 తేది సాయంత్రం 4-30 గంటలకు హాజరైనవారి సమక్షమున బ్లాక్ డెవలప్‌మెంటువారి సమక్షమున గాని వారి అనుమతిపొందినవారిచే గాని సమితికార్యాలయములో తెరవబడును. టెండరు ఫారముల వికారణము తెలుపక నిరాకరించుటకు బి. డి. ఓ. గారు సర్వహక్కులు కలిగియున్నారు సెక్యూరిటి డిపాజిట్టు రూ 40/- లు పంచాయతి సమితి కమిషనరు పేరు చలాను రూపేణ జతపరచవలెను.

M. N. RAHEMAN,
Block Development Officer,
Kovur.

నెల్లూరు సబ్ జడ్జి కోర్టులో

Scs. 132 of 65 B. P. 37 of 72

సాలె మహమ్మద్‌ఖాన్ —వాది.

1. కందికట్టు సుబ్రహ్మణ్యం, 3. కందికట్టు మాధవయ్య —ప్రతివాదులు.

ఈ నెంబరు బ్యాంక్రప్టసీ పిటీషన్ 1 అండ్ 3 ప్రతివాదులకు సే నోటీసు నిమిత్తం 26-4-73 తేదికి వాయిదా వేయబడ్డది. సదరు నోటీసు నిమిత్తం ఆక్షేపణలున్నయెడల పై వాయిదారోజున పగలు 10 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలయును.

—మహమ్మద్ రఫీద్‌భాషా,
వాది ప్లీడరు.

జనతా రైతు

శ్రీ ప్రమాదీచ చైత్ర శుద్ధ ఏకాదశి శుక్రవారం 13-4-73

వినోబాజీ సూచన

ధరలు పెరిగితే జీతాలు పెరగాలి; జీతాలు పెరిగితే ధరలు పెరుగుతాయి ఇదొక విషవలయమైపోయింది. ఒకదానొకటి తరుముకొంటూ పోతున్నాయి; ఎక్కడ నిలుస్తాయో, ఏమవుతుందో తెలియని అగమ్యగోచర పరిస్థితి గావుంది.

ప్రభుత్వం ఎన్ని ప్రతాపాలు పలికినా, ధరలను అదుపులో పెట్టడం దానిచేత కాదనేది స్పష్టమైపోయింది. ప్రభుత్వ మంటే ధరలకు చులకనైపోయింది. దీని దారి దీనిది; వాటిదారి వాటిదిగా వుంటున్నది. ధరలు తగ్గి, హాయిగా బ్రతికే అదృష్టం భవిష్యత్ తరాలవారికైనా లభిస్తుందా అనేదికూడా సందేహమే.

ఒక్కవస్తువుకాదు; అన్నివస్తువుల ధరలు పైకి దూసుకపోతున్నాయి; చంద్రమండలం చూసేకాని, భూమండలం దృష్టిలేదు. ఒకధర నాలుగురోజులైనా నిలకడగా నిలుస్తుందనే నమ్మకంలేదు. నిత్యం పెరగడమే. ఆ పెరగడంకూడా నడకగాలేదు; పరుగుగా వుంటున్నది. రోజూ ధర పెరగడమంటే, రోజూ రూపాయవిలువ తగ్గిపోవడమే. ఐశ్వర్యవంతులకు, అక్రమార్జనాపరులకు, దోపిడిదార్లకు ధరలు ఎంత పెరిగినా దిగుల్లేదు; రూపాయ వస్తువును పదిరూపాయలైనా పెట్టి నిశ్చింతగా కొనగలుగుతారు. అసలు కొన్నివర్గాల వారికి ఈవస్తువులు, ధరలు చాలహీనంగా వుంటున్నాయి; వాళ్ళకు ఇంకా ధరకలిగిన వస్తువులు కావాలి, ఇంకా మేలైనవస్తువులు కావాలి, భూలోకంలో లేనివికావాలి. అటువంటి వాళ్ళకు ధరల పెరుగుదల సమస్యకాదు సామాన్యులకే సంకటం; పరిమిత ఆదాయాలుగల మధ్యతరగతి వారికే వేదన. యమలోకం అనేది, యమబాధ అనేది ఎక్కడోలేవు; ఈ వర్గాలవారు ఇక్కడే నిత్యం అనుభవిస్తున్నారు. అది సామాన్యమైన బాధకాదు, చిత్రహింస!

ధరల పెరుగుదలతోబాటు జీతాలు పెంచుతూనేవున్నారు; పే కమిషన్ మీద పే కమిషన్ వేస్తునేవున్నారు; వారి సిఫారసులను అమలు జరుపుతూనే వున్నారు. పెరుగుదల ఎట్లా సామాన్యమైపోయిందో పెంచాలి అనే ఆందోళనకూడా సహజమైపోయింది నెలజీతగాళ్ళకైతే, అందులో ప్రభుత్వోద్యోగులకైతే, అడగంగా అడగంగానైనా అంతో ఇంతో పెంచుతారు. సంఘంలోని ఇతర వర్గాల సంగతి? బలహీన వర్గాల సంగతి? వారిది నికృష్టమైన పరిస్థితి. ఈ వ్యవస్థలో వారికి మోక్షం వుంటుందనే ఆశ విశ్వాసం లవలేశంకూడా కలుగడంలేదు. కాని పెరగడానికి, పెంచమనడానికి ఎక్కడో ఒకచోట హద్దనేది లేకంటే, పరిస్థితులు ఎంత ప్రమాదకరంగా, ఉపద్రవకరంగా పరిణమిస్తాయో వూహించలేకున్నాము.

ధరలను అదుపులో పెట్టడమంటే, ఉత్పత్తి పంపకాలను తన చేతిలో పెట్టుకోవడమొక్కటే ప్రభుత్వానికి కనిపిస్తుంది. అర్థశాస్త్రరీత్యా అది సరైన విధానం కావచ్చు. ఆచరణలో మాత్రం విఫలమైపోతున్నది. ప్రభుత్వం ఎక్కడ వేలుపెడుతుందో, అక్కడంతా పరిస్థితి మరింత క్లిష్టంగా తయారవుతున్నది. స్వేచ్ఛా వ్యాపారంలో తక్కువగా వున్న ధర, ప్రభుత్వ ప్రవేశంతో పెరిగిపోతున్నది. సాధారణంగా అట్లా వుండడానికి వీలులేదు; వుండకూడదు. అది మన దేశంలో, మన ప్రభుత్వాలకు సంబంధించిన ప్రత్యేక విచిత్రవస్థితి విధానాలు, అమలు - అన్నీ లోపభూయిష్టంగానే వున్నాయి. చిత్తశుద్ధిలేని ధానాలు, శక్తి-సమర్థతలేని ఆచరణలు ఘోరమైన ఈ విఫలతకు కారణాలు. స్వతంత్ర పాలనలో మన సేము; ఈ ప్రభుత్వాలుగా మన ప్రభుత్వాలు కావు. ఆ కష్టనష్టాలు నిత్యానుభవంలోనే కనబడుతున్నాయి. అందువల్లనే వినోబా ప్రయివేటు యాజమాన్యం కాని, ప్రభుత్వ యాజమాన్యం కాని - కఠినంగా వ్యవహరించగలిగితే తప్ప పరిస్థితులు చక్కబడవని పిస్తుంది. ఆహార ధాన్యాలకు సంబంధించి ఇది కొంతవరకు నిరూపిత మవుతున్నది. ఈ దుఃఖ ఇతర వస్తువులధరలతో పోలిస్తే ధాన్యం ధరలే తక్కువ. ఇతర వస్తువులకు ధరలు పెరిగినట్లుగా, ధాన్యానికి పెరగడంలేదు. దానికి కారణం ప్రభుత్వ అదుపేనని మా అభిప్రాయం. ఆ అదుపు ఇంకా తీవ్రమైతే, వాటిధరలు ఇంకా నిలకడగావుండగలవు. కాని, ఇక్కడా ఒక బాధవున్నది. తాను కొనవలసిన ప్రతి వస్తువుకు అధికధరలు కొని, తాను పండించే ధాన్యాన్నిమాత్రం స్వల్పధరకు అమ్ముకోవాలనేసరికి, రైతుకు గిట్టడంలేదు, పొసగడంలేదు. ఇవన్నీ విడదీయరాని సమస్యలు. మూలంలో చికిత్స జరిగితే తప్ప, దారికిరావు.

ధరలపెరుగుదల- జీతాల పెంపుదలకు సంబంధించి ఆచార్య వినోబా జీ ఒక సూచన చేశారు; ఇది కొత్తసూచనేమీ కాకపోయినా, ఆలోచించదగిన సూచన. జీతాలు పెంచుకుంటూపోవడం జరగనివ్వ; జీతంలో కొంతభాగానికి నిత్య జీవితావసర వస్తువులు సరఫరాచేస్తే, ఈ అవసరం కొంతవరకు తీరుతుంది అనేది వారి అభిప్రాయం. ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలు పెంచుకుంటూపోతే, కొంతకాలానికి, ప్రభుత్వ ఆదాయం వేతనాలకుచాలదు. అందువల్లే ఏదైనా నివారణమార్గాన్ని ఇప్పుడే ఆలోచించడం మంచిది. ఈసందర్భంలో పరిశీలించదగినదిగా వుంది- వినోబాజీ సూచన. ఉప్పు పప్పు సరసమైనధరకు దొరికితే, జీతాలు పెంచమనే ఆందోళన తగ్గుతుంది; ఎప్పుడూ అలజడిగావుండే వాతావరణం కాస్త ప్రశాంతిస్తుంది.

కాని ఇది ఆచరణసాధ్యమా? అపాదమస్తకం అవినీతికరంగావున్న నేటి వాతావరణంలో ఇది వీలుపడుతుందా? పూర్వం రైల్వే వుద్యోగులకు నిత్యజీవితావసర వస్తువులు రైల్వేశాఖే సరఫరాచేసేది. కాని అవద్ధతి తర్వాత రద్దుచేయబడింది. కంట్రాక్టర్లు, టెండర్లు అనేటప్పటికి అవినీతి అక్రమం అనుసరించేవుంటాయి బహుశా అవినీతి కారణంగా రైల్వేశాఖలో ఆ పద్ధతి నిరమించబడిందేమో తెలియదు. అధికారపోయినా, ప్రభుత్వమే సరఫరాలవ్యాపారికావాలంటే, నిధులూ కావాలి, తగినయంత్రాంగమూ కావాలి. భాగ్యవంతమైన దేశాలు చల్లగా వుంటాలకూ, అప్పో సప్పో నిధులు లభ్యంకావచ్చు కాని యంత్రాంగం ఎక్కడనుండివస్తుంది? అదీకాక, ప్రభుత్వ పెత్తనమనేసరికి, నిర్వహణ వ్యయం పెరుగుతుంది. అది పైన బడేసరికి, వస్తువుధర బయటకంటే తక్కువేమీకాదు. ఫుడ్ కార్పొరేషన్ సరఫరా చేసే బియ్యం ధరలు గమనిస్తేనే ఆ విషయం తెలుస్తుంది మిల్లర్ల వద్ద తక్కువధరకు తీసుకునే ఫుడ్ కార్పొరేషన్ బియ్యమూ, మిల్లర్లు ఎక్కువధరపెట్టికొని అమ్మే బియ్యమూ- స్థూలంగా ఒకటిగానే వుంటాయి; స్వేచ్ఛగా వదలితే కార్పొరేషన్ కంటే, తక్కువధరకు ఇవ్వడానికి మిల్లరు సిద్ధపడతాడా.

ఏమైనా ఈ విషవలయాన్ని ఛేదించడానికి వుత్తమమైన, ఆచరణ సాధ్యమైన, సత్ఫలితాలివ్వగలిగిన మార్గాన్ని అన్వేషించడం అవసరం. ప్రభుత్వ ఆశ్యకం కంటే, ప్రయివేట్ మార్కెట్‌లో ధరలు నిలకడగావుంచగలిగి ప్రభుత్వ అదుపు అభిలషణీయం. ధరల పెరుగుదలకు, దొంగవ్యాపారానికి, అక్రమ లాభాలకు ప్రభుత్వం సింహస్వప్నం కాగలిగితే పరిస్థితులు వాటంతటవే సర్దుకుపోతాయి ప్రభుత్వంలో అవినీతి రాహిత్యం, రాజకీయ సంకల్పం కావాలి, పటిష్ఠం కావాలి! అవి జరిగే దెప్పుడు? ప్రజలు సుఖపడేదెప్పుడు?

ఆంధ్రోద్యమం-
6 నెలల డైరీ

నవంబరు

1 తేది:

రాష్ట్ర అవతరణోత్సవాల్లో ప్రజలు పాల్గొనలేదు ఎన్జీఓలు 'హక్కుల పరిరక్షణ దినం'గా జరుపుకున్నారు. నెల్లూరు ఎన్జీఓల సభకు కాంగ్రెసు నాయకుల్లో ఒక్క పెళ్ళకూరు రామచంద్రారెడ్డి మాత్రమే వచ్చాడు.

రాష్ట్ర హోం మంత్రి వి. కృష్ణమూర్తి నాయుడు శాంతిభద్రతల కోసం ఏ పరిస్థితులనైనా ఎదుర్కొంటానని, రాష్ట్రంలో వుద్యమమంటూ పెద్దగా లేదని అన్నాడు. నెల్లూరులో అన్ని కాలేజీలు 9 తేది దాకా మూసివేశారు. కావలి కాలేజి మాత్రం జరుగుతుంది.

2 తేది:

ఆంధ్ర, తెలంగాణా నాయకులు ఢిల్లీలో దర్బారు సాగించారు కొన్ని విషయాల్లో ఇరు ప్రాంతాల నాయకులు విభేదించారు. బసిరెడ్డి, కాకాని, టి. రాజారామ్ ఎం మాణిక్ రావులతో ఒక సబ్‌కమిటీ ఏర్పర్చారు.

3 తేది:

సబ్‌కమిటీ ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, డాక్టర్ చెన్నారెడ్డి ఢిల్లీ చేరుకొని, వ్యథానితో వేర్వేరుగా మాట్లాడారు.

విజయవాడలో పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కృష్ణా జిల్లా శాసనసభ్యుల సమావేశంలో ముల్కీ 1974 వరకు పరిమితం చేయాలన్నారు.

కడప స్టేట్ సభలో శాసనసభ్యుడు ఆర్ రాజగోపాలరెడ్డి ముల్కీ అమలును తీవ్రంగా ప్రతిఘటిస్తామన్నాడు.

5 తేది:

ఢిల్లీలో ఆంధ్ర, తెలంగాణా నాయకులు ప్రధానితో, చవాన్‌తో సంప్రదించిన తర్వాత, సమైక్యతా పరిధిలోనే సమస్య పరిష్కారం కావాలన్నారు ఆంధ్ర మంత్రులు తమకు పి. వి. నాయకత్వం మీద పూర్తి విశ్వాసముందని చవాన్‌కు వ్రాశారు. ప్రత్యేక రాష్ట్ర కోరికలోనూ కూడా తెలియజేశారు.

6 తేది:

పి. వి. నగరాలు హైదరాబాదు వచ్చారు మంత్రివర్గ సమావేశం- తన మంత్రుల్లో విభేదాలు లేవన్నాడు పి. వి.

ఇరుప్రాంతాల ప్రజలూ కలసివుండాలని కోరుకుంటున్నారు గనుక సమైక్యతా వాదిలో సమస్య పరిష్కరింపబడ్డు దని అంతవరకు ఓపికపట్టాలని ఆంధ్ర తెలంగాణా నాయకులు ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన చేసినవారిలో పి. వి, బ్రహ్మానందరెడ్డి బెజవాడ గోపాలరెడ్డి చెన్నారెడ్డి, వి. వి. సుబ్బారెడ్డి గారలేగక తెనేటి విశ్వనాథంగారుకూడా వున్నారు

7 తేది:

ఆంధ్ర మంత్రులు వి. వి. యండ్లోను, తెలంగాణా మంత్రులు హయగ్రీవా చారి యండ్లోను వరసగా సమావేశాలు జరుపుతున్నా పగతెగలేదు.

విజయవాడ డివిజన్లో 15 రైళ్ళను విద్యార్థులు అటకాయించారు; గ్రాసులు పగులగొట్టారు.

8 తేది:

ఇరుప్రాంతాల మంత్రులు ఏ పస్కారం పి. వి. కివదిలారు. ఖా చ్చే వి. చ స్కా

రాష్ట్ర సమైక్యతకు పి. వి. కూడా త్యాగం చేయవలసివస్తుందా?

—10-11-72
'జనతారైతు'
పతాక శీర్షిక

రానిదైనా మంత్రులు బద్ధులై వుంటారని పి. వి. అన్నాడు.

అక్కడక్కడా రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి.

9 తేది:

ఆంధ్ర మంత్రుల్లో విభేదాలు- హైదరాబాదును ఫ్రీ జోన్ చేయాలని, ముల్కీ రక్షణలు 1974 కు పరిమితం చేయాలని మంత్రులు వి. వి, కాకాని, భగవంతరావు. కృష్ణమూర్తి నాయుడు, అత్తెం సుబ్బారావు, మూర్తిరాజు, బసిరెడ్డి, సాగి, జయరాజు, చల్లా ముఖ్యమంత్రికి వ్రాతమూలకంగా తెలియజేశారు గోపాలనాయుడు, మునుస్వామి వుల్లోనేనందున వారు దేవ్వర్ఫ చేయలేదు. లక్ష్మణదాసు, మండలి కృష్ణారావు కాట్రు శ్రీరామమూర్తి చేవ్వర్ఫ చేయలేదు.

'ఆంధ్రసేన' ఏర్పాటైంది- అర్థ కిలో. ఏలూరు సభలో కొమ్మారెడ్డి సూర్యనారాయణ రాష్ట్ర సమైక్యతను కాపాడాలని, ముల్కీని రద్దుచేయాలని అన్నాడు.

10 తేది:

ముఖ్యమంత్రి చర్చలవల్ల ఫలితం కనిపించలేదు. విశాఖ, రాజమండి విద్యార్థులు రిలేదీక్షలు ప్రారంభించారు నెల్లూరు బంద్ ప్రశాంతంగా జరిగింది. గూడూరు విద్యార్థులు రైళ్ళను ఆపారు.

11 తేది:

లింక్ హోరా జనతాలను రద్దుచేశారు. అనంతపురంలో సమైక్యతావాదులు, పోరాట వర్ణమచేస వేర్పాటువాదులు పైకి కనిపించకుండా అడ్డున్న నాటకంవల్ల పరిస్థితులు విషమించవచ్చునని; రాష్ట్రనాయకత్వం ప్రాంతీయ ప్రాతిపదిక మీద ఆలోచించడంమాని అన్ని ప్రాంతాల వెనుకబడినతనాన్ని రూపుమాపాలని టి. సి. రంగయ్య ఒక ప్రకటనిచ్చాడు.

12 తేది:

ప్రాంతాలవారీగా శాసనసభ్యులతో ముఖ్యమంత్రి చర్చలు ముగిశాయి ఆంధ్ర ప్రాంత శాసనసభ్యుల్లో ఎక్కువమంది 12 మంది మంత్రుల అభిప్రాయాన్ని బలపరచారు.

విశాఖ విద్యార్థులు యిద్దరు నిరవధిక దీక్ష ప్రారంభించారు గుంటూరు సభలో

— కారవ 8 వ పేజీలో

1942 ఆగస్టు 9 నాటిమాట మరచిపోకూడదు!

సిక్కింలో మనవిధానం ఏవిధంగా వుండాలి?

రాజకీయంగా వెనుకబడినాముగాని, సామాజికంగా అధోగతిలోకి వచ్చాము. ముక్కోటి ఆంధ్రులం వీరంతావాలకేలు గని, అంధులమై వీరాడివచ్చామో జగద్విదితంగదా! ఉంటిగ్రేషనా, విభజనా అనే తర్కంలోకిదిగి, వివక్షన్ని నిందించడం ఈసందర్భంలో అప్రస్తుతం. ఆతర్కం ఆ సందర్భంవేరే. కాని, రమారమి శతాబ్దానికి కలిసి మూడుదశాబ్దాలలోగానే ఒకర్నొకరం ద్వేషించుకొని విడిపోతామనుకోవడం సిగ్గుచేటుకాదూ? పైగా ఎవరు వీనిర్ణయం యివ్వడానికి పూనుకో లేనస్థితి అంతకంటే అన్యాయంకాదూ?

అంధ్రులనుమించినారే అస్సామీయులు. అస్సామీభాష రాష్ట్రం కంతా (నాగాలాండ్, మైజోరాం వగైరాలుపోగా మిగిలిన రాష్ట్రానికంతా) రాజకీయ-అధికారభాషగావలెనని అస్సామీల పట్టుదల. అక్కడి నివాసులైపోయిన బెంగాలీల భాష రెండవభాషగా పరిగణించవలసిందనీ, తమ చదువుసంధ్యలకు బెంగాలీ వాడుకామనీ బెంగాలీలు (పశ్చిమ బెంగాల్‌నుంచి వచ్చి నిల్చిపోయినవారు) అన్నారు. అస్సామీ, బెంగాలీభాషలు అతి సమీపములు. వేషభాషలు సమానములు. ఐనప్పటికీ బెంగాలీల మానసికంగాలకు అస్సామీలు పూనుకునేసరకు పరిస్థితి వచ్చిందంటే మనగతి దుర్గతిగాక మరేమిటి?

ఇటువంటప్పుడు సిక్కింలోవచ్చి కాపురమున్న నేపాలీవారిని సిక్కిం ముల్కీలు' హింసిస్తుంటే, మనంవారికి ఏమని హితవు చెప్పగలం?

చుండి జగన్నాథం

సిక్కింలో రాజకీయ సంస్కరణకోసం నడిచే ఉద్యమంలో పైనిచెప్పిన దుస్థితి రావడం శోచనీయం. వివరాలు మనకు తెలియవు. బాంగ్లాదేశ్‌లోని 'బీహారీ ముస్లిముల' వంటివారా, హింసకు గురియైన పూర్వ నేపాలీసిక్కిమీయులా? కాకపోతే, దారుణం ఒకవేళ అయితే, దాని కొక సౌమ్యమైన పరిష్కారం కావలెను. సౌమ్యవిధానాలకు సలాం చేసి, వంపిందివేసినమనం ఏమని అసీసులో హితవాక్యం పలికేది?

ఒక ఉద్యమం సంగతి. ఉద్యమం మూలాన ఏర్పడిన అశాంత పరిస్థితిని అదుపులోవుంచడానికి సిక్కిం పరిపాలకుల అభ్యర్థనపై మనసేనలు ప్రవేశించినవి. ఉద్యమ ప్రవర్తకులుకూడా మనసాయం కోరుతున్నారు.

బాంగ్లాదేశ్‌లో మనప్రభుత్వం ఏవిధం సాయంచేసింది- సిక్కింలో ఏమి కిచేస్తున్నది? ప్రజలకు ప్రభుత్వానికి ఎక్కడనైనా సంఘర్షణవస్తే మన కర్తవ్యం?

ఆగస్టు తొమ్మిదవతేదీన (1942) మనం లోకానికి తెల్పినమాట మరచిపోదామా? ఏ ప్రజలు ఎక్కడ విమోచనంకోసం పోరాడితే అక్కడ మనం వుంటాం- ఏదో ఒకరూపంలో- అని అన్నామా, లేదా?

సిక్కింలోగానీ మరొక తావునగానీ మన ప్రవర్తన ఆప్రకటనకు అనుగుణంగా వుండొద్దా? వుండవలెననే సంకల్పం మన వ్యక్తులకు మిగిలివున్నదా – లేకుంటే మనం జ్ఞప్తికి తేవాదా? ఇన్ని సమస్యలున్నవి – ఈ సందర్భంలో పరిశీలించవలసినవి.

నేపాళంలో మనపూర్వం ఏం చేశాం? అందుకనుగుణంగా వుండవద్దా సిక్కింలో మన చర్య?

డాక్టర్ రామ్ మనోహర లోహియా మనకొక 'హిమాలయ రాజ్య విధానం' (Himalayan Policy) వుండాలెను

—తరువాత 8 వ పేజీలో

చిన్న చిన్న పాయలని ఏలపించకండి!– పెద్ద ఫోరమునే నిర్మించండి!

ఫోరములు మార్గాలములా? నాయకత్వం వానుమానులా? అంతేనా వర్యవసానం? ఐతే, అతర్వాత?

కాంగ్రెస్ నభ్యులు, అభిమానులు ఆరమేల్కొనవలెను. తమపార్టీ, నాయకులు- ఉపనాయకులు- వినాయకుల- ఉత్సవ విగ్రహాల సంస్థగాని నిజమైన రాజకీయ సంస్థకాదు. చెట్టుపేరు చెప్పుకుని కాయలమ్ముకుంటున్నదిగాని, దానిశక్తి పుడిగిపోయింది. జీవశక్తి నశించింది. దానికి, తమ కోసం, కాసేపు జీవం పోసే నాయకులు మరి కొంతకాలం వరకు రానే వస్తారు. మళ్ళీ మొరార్జీలు, శంకర్ దయాల్ శర్మలు ఏకం అయి, ప్రధాన మంత్రి ఛత్రఛాయలో నడిచినా ఆశ్చర్యం

వారం..వారం..

పడము. కాంగ్రెస్ నాయకులు కలిసి వున్నా, చీలినా కాంగ్రెస్‌లోని సామాన్యులకు ఒరిగేదేమీలేదు-నినాదాలు, జెండాలు మినహా!

ఈతరుణంలో ఒకమహత్శక్తి దేశానికి అవసరం. కాంగ్రెస్ పార్టీని అభిమానించే మిత్రులు తోడ్పడితే ఈశక్తి క్షేమం నిర్మాణమవుతుంది. రాడికల్ భావాలుగల కాంగ్రెస్ వారంతా ఈ నిర్మాణానికి స్వాగతం పల్కండి.

కాంగ్రెస్ పార్టీని విప్లవాత్మకమైన సంస్థగా చేయవలెనని మన రాజకీయ గగనంలో మెరిసిన తారలు రెండు గట్టి ప్రయత్నం చేసి విఫలమైనవి. తరుణం రాక పూర్వమే, నాయకుల పట్ల వైముఖ్యం పూర్తిగా కమునుపే వారు ఆశించిన పూనుకున్నందున, వారి యత్నం ఫలించలేదు.

ఈ తరుణంలో కాంగ్రెస్ పరామర్శకులుగానీ, రూపంలో మార్పులుగానీ, కాకుంటే ఇతర రాడికల్ సూత్రకళలతో కలిసి ఒకశక్తిని సిద్ధం చేయడానికిగానీ కాంగ్రెస్ (ఇందిరా కాంగ్రెస్) నాయకత్వం సుముఖంగా వున్నది

ఈ తరుణంలోనే, త్రిపురలో ప్రవేశించి వచ్చినపుడు యం. యన్. రాయ్ (M. N. Roy) సుభాషచంద్రబోసుకు ఇచ్చిన సలహాను కాంగ్రెస్‌లోని రాడికల్ భావుకులంతా ఇందిరా గాంధికి ఇవ్వవలెను.

ఆ సలహా ఏ రూపంలో వుండవలెనంటారా, వినండి. ఉదా: మన రాష్ట్రమే తీసుకుందాం ఇక్కడి నాయకులలో ఎన్ని మార్పులు జరిగినా ప్రజలకేమైనా వుత్సాహం కలిగిందా? వీరంతా మా నాయకులు అనే భావన కలిగిందా? కలిగించే ప్రయత్నం నాయకులకోసం, వారి అనుచరులకోసం జరిగినమాట వాస్తవమే, కాని, 'వ్యక్త్యభిమానుల'మాట వదలి పెట్టి కాంగ్రెస్ సర్వసభ్య కూటమిలో వీరి నిజాయితీపై విశ్వాసం కలిగిందా? ఐతే ఇందుకు మేము నాయకులను నిందించలేము. అంత నిజాయితీగా వందరిస్తే ఒకరోజు పదవిలో వుండలేమనేవారి ఆవేదనను గమనిస్తే వారిని నిందించలేము, వారిమీద జాలి వేస్తుంది.

ఇటువంటప్పుడు కాంగ్రెస్ నభ్యులు కేంద్రనాయకులకు ఎటువంటి సలహా యివ్వవలెను? ఇదిగో, వినండి: 'అమ్మా! అయ్యా! అసలు నరుకు కాపిటలిస్టులతో భూస్వాములతోనిండి నిర్జీవకృతమైతుంటే, వేదికలు సోషలిస్టుయి లేయి తమలోతాము కీచులాడుకుంటే ఏమి ప్రయోజనం? కావున ఆ వేదికలు పోతేపోయినవి, వాటితోపాటు సోషలిజము నకు వ్యతిరేకంపొందకండి. మన సంస్థలో సోషలిజం అంటే అభిమానం లేని శక్తులను లేకుండా చేయండి, సోషలిస్టు కార్యకర్తలు గల సంస్థగా దానిని రూపొందించండి. లేదా మరం, కాంగ్రెస్ వెలుపలవున్న నిజాయితీ సోషలిస్టు శక్తులతో కలిసి ఒక

—తరువాత 8 వ పేజీలో

ఉన్నమాట—

ఎందుకు ఈ పత్రికలు?

ప్రచురింపబడిన తొమ్మిది మాసాలకు చేరిన 'పాడి-పంటలు'!

ప్రభుత్వం చేతుపారితేనే ఏదైనాపాత్రై పోయేట్లుంది. స్వంతపనికి – కూలిపనికి వుండే తేడాను ఏ జిమమా మార్చలేరు; ఏనాడైనా, ఏ వ్యవస్థలోనైనా స్వంతపని స్వంతపనే, కూలిపని కూలిపనే!

ఆంధ్రప్రభుత్వం 'పాడి-పంటలు' అనే మాసపత్రికను ప్రకటిస్తుంది. ప్రభుత్వ ఆధ్వర్యాన ప్రచురణయ్యే చాల పాత పత్రిక ఇది. వ్యవసాయ విజ్ఞానాన్ని కర్షకులకు అందించడం పత్రిక వుద్దేశ్యం. ఉద్దేశ్యం మంచిదే; కాని అది నెరవేరుతున్నదా అనేది ప్రశ్న. పత్రిక కాని, పుస్తకంకాని పాఠకు చేతికొచ్చిందిచదివించే అనుకిని కల్గించగలిగితేనే నిలబడగలుగుతాయిగాని, బిక్ర్బంధంగా నిలగలిగితే రేపురదించే పరిస్థితికూడా వుండదు. సర్క్యులేషన్ అంటే పెద్దదిగా కనపడుతుదికాని, చదివేవాడుండడు. పాడి-పంటలు పత్రిక ఈ కోవకిందకే వస్తుంది. పాత్రికేయుడుగావుండి ఇంకొ పత్రికను గూర్చి న్యూనతగా వ్రాయడం నబుబుకర పోవచ్చుగాని సత్యం ఇది!

'పాడి-పంటలు' కొంచదివేవాళ్ళను నేను చూడలేదు. వ్యవసాయశాఖోద్యోగుల ఇళ్లల్లో 'పాడి-పంటల'కు చందాలు కట్టించడం ఒకటి కాబట్టి; చదివినా చదవకపోయినా, వుద్దేశ్యం నెరవేరినా నెరవేరకపోయినా, డబ్బులు మాత్రం ముడుతున్నాయి, పత్రిక యెలవటుండా ఎప్పుడో ఒకప్పుడు వస్తున్నది. రైతులకు వుపయోగకారికాని ఈ పత్రిక, ప్రభుత్వానికైనా లాభదాయకంగా వున్నదా అంటే, గట్టిగా చెప్పలేము; సాధారణంగా నష్టం తప్ప లాభం వుండదు. 'పాడి-పంటల'కు సంబంధించి ఈ పరిస్థితి ఈనాటిదికాదు; అనాదిగా ఇంతే!

ఒక వ్యవసాయ విసనాధికారి ఈసారి యితను 'పాడి-పంటలు' చందాదారుగా చేర్పించారు. అడిగితే చేదమైనా, అనక్తితోనే చెల్లించాను చందా. ఎప్పుడుకట్టానో ఏమోకాలియను; తొలిసంచిక (1972 జూలైనెల సంచిక) 1973 మార్చి 30 తేది చేరింది! అంటే పత్రికవెలువడిన తొమ్మిదిమాసాలకు పాఠకునిచేతికి వచ్చిందన్నమాట! దినపత్రిక రావటం ఒకగంట లేటైనా, వారపత్రిక చేరడం ఒకరోజు ఆలస్యమైనా పత్రికల వాళ్లతోలుపొటుస్తారు పాఠకులు. అటువంటిది ఒకమాసపత్రిక, అర్నివవర లాప్రస్కులంగా వచ్చే ప్రభుత్వపత్రిక ఇంత ఆలస్యంగా వస్తుందంటే ఏమ కోవాలి? ప్రభుత్వ ఆధ్వర్యాన నడవడంలోనే వున్నదిమగోవాలి!


ఒక్క 'పాడి-పంటలే'కాదు; ప్రభుత్వం ప్రకటించే ప్రతి పత్రిక, పంపే ప్రతివార్త ఇంతే! కేంద్రప్రభుత్వం వుంది; దాని ఆధ్వర్యాన ఎన్నిపత్రికలు వెలువడుతాయో

'యథార్థవాది'

చెప్పలేము. వాటిస్థితి ఇంతే! ఒక్కటి సమాచారానికిరాదు. కేంద్ర సమాచారశాఖవుంది. జలికిన్ను, గిలికిన్ను లోలెక్కన్ని వస్తాయి. తాము చాలముందుగా పంపుతున్నట్లు, పత్రికలవాళ్లు తొందరపడి ప్రకటించివేస్తారేమోనన్నట్లు, వాటిమీద ఫలానా తేదీలోగా ప్రకటించరాదు అనే షరతు వుంటుంది. కాని ప్రత్యక్షంగా అది చేరేసరికి, కాలదోషం పట్టిపోతుంది. రిపబ్లిక్ దేశువంటిదీనిదిపాత్రకంత్రస్వాతంత్ర్యదినోత్సవానికి, స్వాతంత్ర్యదినోత్సవానికి రిపబ్లిక్ దేశు చేరుతుంటాయి. ఇత అధ్వాన్నంగా పనిచేసే డిపార్టుమెంటు ఎందుకు, తగలబెట్టరాదా అనిపిస్తుంది. మనదేశంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను గురించి, మన సమాచారశాఖకంటే, ఇతరదేశాల సమాచారశాఖలు ఎక్కువ ప్రచారం చేస్తున్నాయి; ఆ కార్యాచరణాలు, చిత్రాలు చూస్తే మనదేశంలో ఇంతపెద్ద పనులు జరుగుతున్నాయా అనిపిస్తుంది. మరి ఇటీవల భారత సమాచారశాఖ మరీఅధ్వాన్నమైపోయింది!

ఇంతకూ చెప్పవచ్చేదేమంటే, 'పాడి-పంటలు' వంటి ప్రభుత్వపత్రికలు చరమదండగ సకాలంలోరావు, ప్రత్యేకమైన సమాచారాన్నీ ఇవ్వలేవు. 1972 జూలై సంచికలో ఇచ్చిన సమాచారానికి 1973

– తరువాత 8 వ పేజీలో



నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

14 లారీల బియ్యం

12 తేదీ ఉదయం సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్లలో 14 లారీల మొలగొలుకుల బియ్యం తెలివరికి వచ్చాయి. 1 లక్ష 40 వేల రూ.ల విలువచేసే ఆ 1671 బస్తాలబియ్యం ఒంగోలుడీలర్లు ఎఫ్.సి.ఐ.కి లెవీక్రింద కొలబడుతున్నారు. ఇందు కూరుపేట బి.డి.ఓ. శ్రీ సుందరరామయ్య తనిఖీచేసి, అవి నెల్లూరు, కోవూరు రైస్ మిల్లర్లనుండి కొనుగోలుచేసి, ఒంగోలుజిల్లా నుండి మిల్లర్లు లెవీ యిచ్చినట్టుగా రికార్డు సృష్టించి, ఎఫ్.సి.ఐ. కి మోసంతో యివ్వబూనుకొన్నారని తేల్చి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మోసం పుకళ్ళ చాల కాల నుండి కొనసాగుతున్నదట

శ్రీ ఎ. సుందరరామయ్య అంటీస్మగ్లింగ్ విధినిర్వహణలో చాల చురుగ్గా పని చేస్తున్నాడు. గతనెలలో 1½ లక్ష విలువ చేసే బియ్యం అక్రమరవాణాను పట్టుకొని కేసుపెట్టాడట. అన్ని వస్తువులను వేలం చేసి, అందరు అధికారులు హుషారుగా అనెస్టుగా వుంటే దొంగమార్కెట్ ఎక్కడ వుంటుంది?

విడవలూరు స్త్రీ సజీవదహనం!

విడవలూరులో 8 తేదీ రాత్రి జరిగిన ఈ దారుణ సజీవ దహనకాండ వినండి. ఆ వూళ్ళో విజయ నరసింహారెడ్డి అనే అతనికి, పి. జయలక్ష్మమ్మ అనే జంగమ కులస్తురాలితో సంబంధమున్నదట. 8 తేదీ రాత్రి నాల్గిద్దరూ ఏకశయ్యాగతులైవుండగా ఎవరో ఆసిడ్, కిరోసిన్ తెచ్చి వాళ్ళమీద పోసి అగ్గిపుల్ల గీసేశారట. మంటలు రేగిపోయాయి; ఇద్దరూ బాగాకాలిపోయారు. వెంటనే వాళ్ళను బస్సులో వేసుకొని నెల్లూరికి డాక్టరు మధుసూదనశాస్త్రి ఆస్పత్రికి తెచ్చారు. అప్పటికే జయలక్ష్మమ్మ చావుబతుకుల మధ్య వుండడంవల్ల ఆమెను పెద్దాస్పత్రికి పంపించారు. ఆమె అక్కడ మర్నాడు సాయంకాలం కాబోలు చనిపోయిందట. విజయ నరసింహారెడ్డికి అంత ప్రమాదకరమైన గాయాలు కాదు. మధుసూదనశాస్త్రి ఆస్పత్రిలోనే చికిత్స పొందుతూ, ఈరోజు పెద్దాస్పత్రికి తరలింపబడినాడట.

జరిగి ఐదురోజులైనా యింకా పోలీసువర్గాల్లో కదలిక వచ్చినట్టులేదు. దరావు యివ్వడివ్వడే ప్రాణాంతకమైన దుండగీడు; యింకా అరెస్టులేదు.

ఈ దారుణానికి కారణం రకరకాలుగా చెప్పుకొంటున్నారు. ఊళ్ళో పార్టీలుకారణమంటూ; వాళ్ళిద్దరి సంబంధాన్ని సహించలేనివారు జరిపించారో, జరిపించింది గానో వుండవచ్చునంటారు. టి. వ. హైస్కూలునుండి నైట్రిక్ యాసిడ్ తెచ్చి ఈ ప్రయోగం చేశారని అనుకొంటున్నారు.

స్వర్ణకంకణం

35 ఏళ్లు ఆంధ్ర నాటకరంగంమీద హాస్యేంద్రుడుగా, నిర్వాహకుగా, నక్షత్రకుడుగా, కనుపరిత్తి రాణించి; 60 ఏళ్ల వృద్ధాప్యంలోనూ నాటకాలపిచ్చి వదలకుండా వుత్సాహంతో ప్రదర్శనలిస్తున్న నెల్లూరీయుడు శ్రీ పోతిరెడ్డి నరసింహగుప్తను ఆయన అభిమాన, మిత్రబృందాలు 8 తేదీ టౌనుహాల్లో సన్మానించాయి. డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు సభను అధ్యక్షించి, నరసింహగుప్తను స్వర్ణకంకణ హస్తుని చేశారు.

నరసింహగుప్త నాటక కళాసేవను ప్రశంసిస్తూ సహానటుడు ప్రొద్దుటూరు కృష్ణారెడ్డి, కవి రాజన్న, మరుపూరు కోదండరామరెడ్డి ప్రసంగించారు. కార్యనిర్వాహకుడు కొండేటి సుబ్రహ్మణ్యం, గుప్తగారి గుణవిశేషాలు వ్యాఖ్యానించగా అక్కడికక్కడే 18 నాటకప్రదర్శనలు వసూలయ్యాయి. సభ అనంతరం నరసింహగుప్త 'రోషనారా', 'హరిశ్చంద్ర' ప్రదర్శించారు.

రాజన్న కవి కావ్యం 'అవతారమూర్తులు'ను డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు ఆవిష్కరించారు

సమైక్యతాసభ

ఆనం వెంకటరెడ్డి వగైరా సమైక్యతావాదుల వార్షికసభలు 7 తేదీ వి. పి. నగర్ సభతో పూర్తయినట్టున్నాయి. ముంగమూరు సోదరులు, మాజీ మునిసిపల్ కౌన్సిలరు బండి రమణారెడ్డి వగైరాలు పెద్ద బహిరంగసభ ఏర్పాటుచేశారు. వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. 'వైఆనం వైవై ఆనం' అంటూ కొత్త నినాదాలుకూడా యిచ్చారట

మెకిన్స్ ఎన్నికలు

ఎనిమిదేళ్ళనుంచి ఎన్నికలు జరుగని వ్యవహారాలు జరిగే క్లబ్బు మారిపోయి, పూర్వపు టెన్నిక్యాంపు కలిసికట్టుగా లేకుండా చేసుకొన్న నెల్లూరు టౌన్‌క్లబ్ — మెకిన్స్‌లైబ్రరీ కార్యవర్గం ఎన్నికలు 8 తేదీ ముమ్మురంగా, చిన్నసైజు మునిసిపల్ ఎన్నికల్లాగా జరిగాయి. ఆనం సుబ్బరామరెడ్డి (బలయ) అధ్యక్షుడుగా, బెజవాడ సుందరరామరెడ్డి కార్యదర్శిగా, కె. వి. సుబ్బారెడ్డి కోశాధికారిగా, మరొక ఏడుమంది కార్యవర్గసభ్యులుగా ఎన్నికయ్యారు. కొత్తకార్యవర్గం క్లబ్‌కు కొత్త మాఱ్పును తెస్తుందని ఆశిద్దాం.

పోస్టు గ్రాడ్యుయేట్లు

ఒక్క నెల్లూరులోనే 30 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా వున్నారట. వారు ఏర్పాటుచేసుకున్న సంఘానికి ఇంతస్టిట్యూట్ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ పి. వెంకటరత్నం 4 తేదీ టి. వ. హాల్లో ప్రారంభోత్సవం జరిపారు. ఎస్. పి. శ్రీ బి. శ్రీకాంతరెడ్డి అధ్యక్షించారు. సంఘ వుపాధ్యక్షుడు శ్రీ పి. దేవదానం స్వాగతం చెప్పగా, కార్యదర్శి శ్రీ ఎం. విద్యాసాగర్ తమ సంఘ స్థాపన ధ్యేయాలు వివరించారు. వి. ఆర్. కాలేజి ఎన్నార్టి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ... మూర్తి తదితరులు ప్రసంగించారు. ప్రారంభోత్సవం ముక్తసరిగా, నిరాడంబరంగా జరిగింది.

ఈ సంఘానికి అధ్యక్షుడు కె. ఎస్. సి. ప్రసాద్, సహాయకార్యదర్శి సి. నారాయణరావు, కోశాధికారి ఆర్. నాగేశ్వరరావు.

మరణం

నెల్లూరులో ప్రప్రథమ (సరస్వతి టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ – 1927) టైప్ రైటింగ్ ఇన్‌స్టిట్యూటును నెలకొల్పి, జీవితాంతం దానికే అంకితమై అసంఖ్యాకంగా స్టెనోగ్రాఫర్లను తయారుచేసిన శ్రీ ఎ. రామారావు 11 తేదీ మరణించారు. రామారావు మితభాషి, సౌజన్యమూర్తి, విద్యార్థుల ప్రేమగౌరవాలను పొందిన వ్యక్తి. వారి కుటుంబానికి మా సానుభూతి.

నెల్లూరు హత్య

కపాడిపాళెంవాసి, టాక్సీ ఓనరు శ్రీ పోలాసు అనంతం (32) 10 తేదీ కనక మహల్ టాక్సీస్టాండు వద్ద పడనాల అంథోనితో కత్తితో పొడవబడి, పెద్దాస్పత్రిలో మరణించాడు. ఈ గొడవలో గాయపడిన ఆంథోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడట

నెల్లూరు బజారు

మొలగొలుకులు కొత్తవి పుట్టి		730-00
వడ్లు (గార్కెట్‌ధర)		930-00
జొన్నలు	,, ,,	650-00
రాగులు	,, ,,	700-00
ఉలవలు	తూము 1 కి	64-00
పిల్లిపెసలు	,,	64-00
పచ్చ పెసలు	,,	109-00
మినుములు	,,	112-00

Grams: OPENGER Phone No. 70.

ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD

TENDER NOTICE

1. Sealed tenders in prescribed tender forms will be received by under signed upto 12 Hrs. on 19-4-73 for the following works and will be opened at 15-30 Hrs. on the same day.

S. No.	Specification No.	Description of work	Approx. value of work	E.M.D. to be paid
1.	1/73-74	Transport of different materials from different stores of A.P.S.E.B. to Central stores, Gudur and viceversa.	Rs.25,000	Rs.625
2.	2/73-74	Supply of 1/2" (12.5 mm) H. B. G. metal and sand at Gudur Central stores	Rs.25,000	Rs.625

2. The prescribed tenders are available for sale in the office of Divisional Elecl. Engineer/Operation/Kotamitta, Nellore. The cost of each tender specification is Rs. 5-15 Ps. which should be paid in the from of demand draft drawn in favour of Deputy Chief Accountant/Operation Division Nellore payable at State Bank of India, Nellore.

3. The specification will be sold upto 17-00 Hrs. on 18-4-73.

4. Tender conditions and details are available in tender form.

5. Tenders without E. M. D. and not in purchased form will be summarily rejected.

—V. S. MURTHY,

Divisional Elecl. Engineer, Operation, Nellore.

చావులు, గాయాలులేని సున్నితప్రమాదం

సర్కార్ ఎక్స్‌ప్రెస్ పట్టాలుతప్పింది!

మద్రాసునుండి కాకినాడవెళ్ళే సర్కార్ ఎక్స్‌ప్రెస్ (రైల్వే పరిభాషలో 43 ఎక్స్‌ప్రెస్) 11 తేదీ రాత్రి నెల్లూరుకు దక్షిణంగా ఆరుమైళ్ళ దూరంలో కొడవలూరు వద్ద పట్టాలుతప్పి, పెద్ద ప్రమాదానికి గురి అయింది. ప్రాణనష్టం సంభవించక పోవడం, పెద్దగాయాలుకూడా లేకుండా ప్రయాణీకులందరూ క్షేమంగా బయట పడడం కేవలం అదృష్టమే అనాలి. ఒక్క ప్రయాణీకుడికి మాత్రం స్వల్పగాయాలు తగిలాయి.

రాత్రి 1.45 గంటలప్పుడు జరిగిందీ ప్రమాదం. తెల్లవారి ఈ విశేషం అక్కడికి చేరేసమయానికి ప్రయాణీకులను తరలించేశారు. గూడూరునుండి వచ్చిన ఒక ప్యాసింజర్లో ఎక్కించి పంపించారు.

ప్రమాదం ఎట్లాజరిగిందీ అక్కడ వుండిన డ్రైవరు, రైల్వే అధికారులను విచారిస్తే తెలిసిన సమాచారమిది– రైలు 60 కిలోమీటర్ల వేగంతో పోతుంటే, ఆ ప్రాంతం కొంచెం పల్లంగా అనిపించి ఏదో ఒక్క కుదుపు యిచ్చిందట. వెంటనే బ్రేక్ వేశారు; హ్యాండ్ బ్రేక్‌కూడా వేయడంతో రైలు తపీమని ఆగిపోయింది.

మొత్తం 12 బోగీల్లో 9 పట్టాలు తప్పిపోయాయి. కొన్ని పెట్టెలు మరీ తూర్పుకలాగేసి, వాలిపోయాయి. ఇంజను, దానిని ఆనుకొనివుండిన పెట్టె; చివరి రెండుపెట్టెలు మాత్రం పట్టాలమీద నిలిచాయి.

రైలుకు పెద్ద నష్టమే సంభవించింది. తొమ్మిది కంపార్టుమెంట్లూ బాగా దెబ్బతిన్నాయి. క్రిందిభాగం నేలకు రాసుకొని పోవడంవల్ల చాలా చక్రాలు విరిగి, దగ్గుదగ్గుపోయాయి. ఫస్టుక్లాసు స్లీపర్లకు కూడా చెప్పుకోతగిన నష్టమే కలిగింది.

అప్పటికప్పుడే విజయవాడ నుంచి వచ్చిన రైల్వే అధికారులను ప్రమాదకారణమేమిటని అడిగితే ఇదమిత్థంగా చెప్పలేమన్నారు. కానీ ఎవరో కావాలనిచేసిందిగా చెప్పడానికిలేదని, ఇంజనీరింగ్ తప్పిదం వల్లనే ప్రమాదం సంభవించివుండొచ్చునని అభిప్రాయపడ్డారు. కలెక్టరు శ్రీ కె. ఓబయ్య, ఎస్. పి. శ్రీ బి. శ్రీకాంతరెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టర్ ఎస్. రాధాకృష్ణ వగైరా హుటాహుటిన ప్రమాదస్థలానికి వెళ్ళారు.

ఆ దృశ్యాన్ని చూస్తే ఒక్కటి అనిపించింది. ఇంజను, ఒక కంపార్టుమెంటు దాటగానే ఒక రైలుపట్టా తుంటలుతుంటలై పోయి రెండు లైన్ల మధ్య పడిపోయింది. బహుశా ఆ రైలుపట్టాముక్కే ఈ ప్రమాదానికి కారణమేమోనని పించింది. రైలు పట్టాలుకూడా మన కాంట్రాక్టర్ల నిర్మాణస్థాయికి మన బ్రిడ్జిల స్థాయికి దిగజారాయంటే ఆశ్చర్యంగానేవుంది. రైలుపట్టా విరిగిపోవడమంటే ఎక్కడా వినలేదు.

ఏమైతేనేం పెద్ద ప్రమాదమే తప్పింది. ఆడమగ, పిల్లాపాప మొదలైన దాదాపు 400 మంది ప్రయాణీకులు ఆ నిర్జన ప్రదేశంలో, నిర్మానుష్యంగా చీకటిలో దాదాపు ఆరుగంటలసేపు పడిగాపులు కాచినప్పటికీ ఒక్కరికీ ప్రమాదంలేకుండా తప్పిపోవడం హర్షించదగిన విషయమే! రైలు బోల్తాపడకుండా పడమరకేగనుక వాలివుంటే పెద్దప్రమాదమే అయివుండేది. అప్పుడు దైవికంగా తప్పిపోయింది

మొత్తంమీద ఈ సర్కార్‌ఎక్స్‌ప్రెస్‌కు ఏదో శాపమున్నట్టుంది. ఆడీ మనమెవేలు వేనాయపాలెం మధ్యనే అనుభవించాలని రాసిపెట్టినట్టుంది దాని మొహాన!

స్వర్గీయ బెజవాడ రామచంద్రారెడ్డి

ప్రాజ్ఞపూజ్య ప్రభావాన్విత ప్రౌఢ
దివ్యనాటకాముకీ విభుండు
సుమనస్సువీన శోభాపరంపర
సందర్శ కువలయానంద రతుడు,
శ్రితచకోర ప్రీతిహితకార్య సర్వస్వ
ధామసాలోక విశ్రాంతికరుడు,
రాజశాస్త్రార రమ్యాస్వర గమ్య
శ్యాదృవ్యకాంతి రసాత్రయుండు

ధీరతాన్వితసార గంభీరమూర్తి
సౌమనస్యపుగిడ్డి శ్రీరామచంద్ర
రెడ్డి బెజవాడ వంశ రత్నదిపుడా శ
శనమించెను సత్తతు లార్తిగ దే!

—వేములపాటి సుబ్బరాయుడు

జమీన్ రైతు

సంవత్సరం చందా	రు. 16-00
6 మాసములకు	రు. 9-10
విడిప్రతి	రు. 00 30

వోల్టాస్ లిమిటెడ్‌వారి

1. ఇంటర్‌నేషనల్ బి 275
(పెట్రోల్ - హైడ్రాలిక్ 35 హార్సుపవరు)

మరియు

2. ఇంటర్‌నేషనల్ 434
(44 హార్సు పవర్)

ట్రాక్టరు వెంటనే దొరుకును

వివరములకు వెంటనే మాతో సంప్రదించండి.

— ఇట్లు —

బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్,

(వోల్టాస్ లిమిటెడ్‌వారి ఆథరైజ్డు డీలర్సు)

(కొత్తూరు - పాత నెల్లూరు జిల్లాలకు)

15/529, ఆర్. ఆర్. స్ట్రీట్, నెల్లూరు 1.

హైదరాబాదు రాయబారం

★ సమగ్ర సోమశిలను ఐదవ ప్రణాళికలో చేర్చాలి!
★ కావలి కాల్వను చేపట్టాలి; కనుపూరును పూర్తిచేయాలి!
★ పెన్నకు కె. సి. కెనాల్ నీరు దింపి పైర్లను కాపాడాలి!
★ నల్లపరెడ్డివారి పరిపాలనమీద దర్యాప్తు జరిపించాలి!

10 తేది శాసనసభ్యులు, సమితి ప్రెసిడెంట్లు హైదరాబాదులో గవర్నరును సలహాదారు శర్మ, బి. కె. రావు గార్లను కలుసుకొని వివిధ సమస్యలపై నివేదికలు సమర్పించారు. రాయబారంలో ఆనం వెంకటరెడ్డి, వి. తి. రెడ్డి, పెళ్లకూరు రామచంద్రారెడ్డి, పి. చెంచు-మయ్య, కె. శ్రీహరి నాయుడు, ఎం. నానాదాసు; ఆనం భక్తవత్సలురెడ్డి, ఎం. ఆదినారాయణరెడ్డి, కాకి రవిచంద్రారెడ్డి, టి. వెంకటసుబ్బారెడ్డి, సి. వి. కృష్ణారెడ్డి, నెల్లూరు రామరెడ్డి; రాజ్యసభసభ్యుడు ఎన్. జనార్దనరెడ్డిగారలు పాల్గొన్నారు.

సమగ్ర సోమశిల ప్రాజెక్టును ఐదవ ప్రణాళికలో చేర్చి, నిర్మాణం చేపట్టవలసిందిగా రాయబారంవారు విజ్ఞప్తి చేశారు. కావలికాల్వపని ప్రారంభించవలసిందని, కనుపూరుకాల్వను పూర్తిచేయవలసిందని, తూపిలి చెరువుకు నంబూరు దింది స్వర్ణముఖిలో బెడ్‌రెగ్యులేటర్ల పనికూడా తక్షణం చేపట్టవలసిందని విజ్ఞప్తి చేశారు. సోమశిల విషయం బి. కె. రావుగారితో చర్చించి దాని విషయంలో వెంటనే చర్య గైకొనగలనని శ్రీ శర్మ చెప్పినట్టు తెలుస్తున్నది.

కె. సి. కెనాల్ నీరును పెన్నకు దింది కలిగిరి, సర్వేపల్లి, నెల్లూరు చెరువుల క్రింద సాగైవున్న పైర్లను కాపాడవలసిందిగా శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. బ్రహ్మానందరెడ్డిగారి హయాంలో సమ్మెలో పాల్గొనని ఉద్యోగులకు బోనస్ ఇవ్వడం జరిగిందనీ; మొన్నటి సమ్మెలో మునిసిపల్ స్కావెంజర్లు వగైరాలు సమ్మెలో పాల్గొనలేదని, అలాంటి వారికి బోనస్ ఇస్తే ప్రోత్సాహకరంగా వుండగలదని శ్రీ వెంకటరెడ్డి శర్మను కోరారు.

వాకాడు సంస్థల మీద జరుగుతున్న దుష్ప్రచారాన్ని గూర్చికూడా నివేదించడం జరిగింది. సంస్థలమీద రాగద్వేషరహితమైన న్యాయమైన విచారణ జరిపి, రాజకీయవాదుల కబంధహస్తాలనుండి వేలాది బలహీనవర్గ పిల్లల వికాసానికి దోహదమిస్తున్న ఈ సంస్థలను కాపాడవలసిందని, రాజకీయద్వేషంతో దుష్ప్రచారం చేస్తూ సంస్థలను అప్రతిష్టపాలు చేస్తున్న వారిపై చర్య తీసుకోవలసిందని కోరారు.

నల్లపరెడ్డి సోదరుల పరిపాలనలో జిల్లాపరిషత్తు, కోటసమితి, కోట కూరల్ బ్యాంకు, భూమి తనఖా బ్యాంకు వగైరా సంస్థలలో 20 లక్షలరూపాయలు దుర్వినియోగమైనట్టు ఆరోపణ వ్నవని కోట సమితిలోని 24 మంది సర్‌పంచ్‌లు యిచ్చిన పిటిషన్‌పై విచారణజరిగి, నివేదిక తయారైవున్నదని, దానిని పరిశీలించి, ఈ ఆరోపణలపై సి. బి. ఐ. దర్యాప్తుకు ఉత్తర్వు చేయవలసిందని కోరారు.

శ్రీ జనార్దనరెడ్డి ఆరోజే హైదరాబాదులో పత్రికా విలేఖరులను ఆహ్వానించి, శ్రీ శ్రీనివాసులురెడ్డి తను సంస్థలపై సాగిస్తున్న దుష్ప్రచారాన్నిగూర్చి; నల్లపరెడ్డి సోదరుల అక్రమాలనుగూర్చి గవర్నరు, శర్మలకు యిచ్చిన నివేదికలను వివరించారు. అంతేకాదు సమితి ప్రెసిడెంటుగా శ్రీ శ్రీనివాసులురెడ్డి వాకాడు సంస్థలనుగూర్చి వ్రాస్తూ వ్రాసిన అంశాలను విలేఖరులకివ్వడం జరిగింది. పూజ్యులు, పితృపాదులు అంటూ పొగడ్తలు గుప్పించిన ఉత్తరాలను టేప్‌రికార్డర్ ద్వారా వినిపించి చలన చిత్రాల ద్వారా చూపించడంకూడా జరిగింది. తన కుటుంబం చేసిన అక్రమాలనుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే శ్రీనివాసులురెడ్డి వాకాడు సంస్థలమీద ధ్వజమెత్తుతున్నారని జనార్దనరెడ్డి వివరించాడు. ఆ విలేఖరుల సమావేశంలో శ్రీ వెంకటరెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.

ఇంతవరకు 'ఏకపక్షంగా, ఒకేవైపుగా' వచ్చిన వ్యవహారం. ఇప్పుడు రెండవవైపు కూడా ప్రారంభమైంది. వాకాడు సంస్థలు-శ్రీనివాసులురెడ్డి ద్వేష ప్రచారానికి సంబంధించి ఒక నిష్పాక్షిక పరిశీలన అవసరమవుతుంది. చూదాం!

హైదరాబాదులేఖ

(మొదటి పేజీ తరువాయి)

అన్నిటికి మించి విశేషం కోయిలకుంట్ల నుండి నాయకుడు బి. వి. సుబ్బారెడ్డి కూడా "విశ్రాంతి" కోసం హైదరాబాదు యీ సమయంలోనే రావడం, బ్రహ్మానందరెడ్డి ఆయనను మిరాలం గెస్టుహౌసులో కలుసుకొని ఒకగంట మంతనాలు జరపడ; అదేవిధంగా డాక్టరు చెన్నారెడ్డి ఢిల్లీనుండి రావడ కూడా జరిగింది.

అయితే సుబ్బారెడ్డి వస్తూనే "విభజన వినా మరోమార్గంలేదు" అని అన్నా "నిర్బంధమైన సమైక్యరాష్ట్రమనే వ్రతిపాదనకూడా ప్రజలముందు పెట్టగల" మన్నారు. "రాష్ట్ర విభజనకూడా అగ్రనాయకుల దృష్టిలో వుంది" ని, అయినా వారు రాష్ట్రవిభజనవల్ల వచ్చే సమస్యలను తమకు వివరించారని డాక్టరు చెన్నారెడ్డి కూడా చెప్పారు. తనకు వ్యక్తిగతంగా "విభజన" మనేది లేదంటూనే "ప్రజల నిజమైన కోరికలు తప్పక మన్నించవల్సిందేనని" బ్రహ్మానందరెడ్డిగారు చెప్పి, ప్రాథమైన ప్రజాభిప్రాయం తప్పించుకోవడం ఎవరికీ సాధ్యంకాదు అనికూడా పలికారు.

ఈ నాయకులంతా చివరి వాదాలను వారు చెప్పుతున్నా వారి మదిలో ఉభయ ప్రాంతాలకు అంగీకారయోగ్యమయిన శాశ్వత పరిష్కారమార్గం చూడాలనే అంతర్గతమైన తపన కూడా ప్రస్ఫుటమౌతోంది. దానికి తార్కాణంగానే "అందుకు తగినంత ఏర్పాట్లు తగవ"ని "శాశ్వత పరిష్కారమార్గం సాధించాల" ని బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు. అందుకనే అన్నది రాష్ట్రరాజకీయాల కొత్తమలుపు కనుచూపులో వుందని. అయితే "నిర్బంధమయిన సమైక్యరాష్ట్రం" మాత్రం ఇంకా బ్రహ్మపదార్థంలాగనే అస్పష్టంగా, అవాఙ్మానస గోచరంగానే వుంది.

ఈలోగా "రాష్ట్ర శాసనసభను వెంటనే రద్దుచేసి ఎన్నికలు జరిపించాలి" అనే కాంగ్రెసేతర వేర్పాటువాదుల ప్రతిపక్ష కాంగ్రెసు వాదులను ఏకంచేస్తోందని, మరింత దగ్గరగా, దిక్కుగా తెస్తున్నది.

పండ్ల నిలువ...

(7వ పేజీ తరువాయి)

కము వుంటుంది. అయితే, పైన పేర్కొనినట్టు థయాబెన్డజోల్ కలిపిన నీటిలో ముంచి, ఆరనిచ్చి, నిలువచేసినట్టయితే కుళ్ళిపోకుండా వుంటాయి.

పైవిధముగా థయాబెన్డజోల్‌తో శుద్ధిచేసిన పండ్ల నాణ్యత ఏమాత్రమూ చెడిపోదు. అంతేకాక, మామూలు ఉష్ణోగ్రతలో కమలాఫలాలు 7 రోజులు, తియ్య నారింజ 10 రోజులు, అనాబ్-ఇ-షాహి ద్రాక్ష 8 రోజులు, అరటి 8 రోజులు నిలువ వుంటాయి. వీటినే శీతలీకరణ సౌకర్యము కలిగిన గదులలో వుంచినట్టయితే కమలాఫలాలు 40 రోజులు, తియ్యనారింజ 60 రోజులు, అనాబ్-ఇ-షాహి ద్రాక్ష 20 రోజులు, అరటి 20 రోజులు నిలువవుంటాయని కనుగొనబడింది.

పై రసాయనద్రవ్యపు ఖరీదు 100 పండ్లకు 30 నుండి 50 పైసలు మాత్రమే అవుతుంది. థయాబెన్డజోల్‌ను మనదేశంలోనే తయారుచేసినట్టయితే ఇంకా చౌకగా లభించవచ్చును.

—— [బి. సి. ఎ అర్.]

పంచాంగం

చైత్రమానం

ఏప్రెల్ 4 తేది మొదలు మే 2 తేదీ వరకు చైత్రమానం.

వృష్యర్ధ రిష్టం

ఈ మాసం మేఘచలనం, సుకృష్ణి, అతివృష్టి మిశ్రమం. కృష్ణపక్షం, ఏప్రెల్ 18 తేది నుండి ధరలధికం, ప్రజాపాలక వర్గస్వరకల్లోలం, తలక్రిందులు.

అశ్వనికార్తె


ఏప్రెల్ 13 తేది రాత్రి 6-53 గంటల మొదలు, 27 తేది మధ్యాహ్నం 11-44 గంటల వరకు అశ్వనికార్తె యుండును.

ఏప్రెల్ నెల తిథులు

14 శని	ద్వాదశి	పా	6-44	గం.వ.
15 ఆది	త్రయోదశి	పా	5-37	,,
16 సోమ	చతుర్దశి	పా	5-51	,,
17 మంగళ	పూర్ణిమ	పా	6-32	,,
18 బుధ	పాడ్యమి	రా	7-38	,,
19 గురు	విదియ	రా	9-03	,,
20 శుక్ర	తదియ	రా	10-44	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

వివాహమునకు—ముందు—వెనుక కోయిన యవ్వనమును తిరుగాపొందండి.



బివ్యాధి వీరకమైనను దిగులుపడవద్దు. పురుషత్వం తక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత, నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరి గారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట.

(మదీనా వాచ్ కంపెని ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

అమ్మబడును

ఒంగోలుజిల్లా కందుకూరు టౌనులో నివాసయోగ్యమైన కూడలిలో 3 వైపుల రోడ్డు ఒకవైపు వ్యాపారిగొడ, వాడిగల 80 అంకణములు (7680 చ. అ.) లో ఒక పెద్దయిల్లు, రెండు చిన్నయిళ్ళు అమ్మబడును.

— వివరములకు —

ఆర్. సి. మూర్తి.

2-2-1126/3/1-ఎ

కొత్తనల్లకుంట - హైదరాబాదు. 500044.

ఫోను: 43178. ఆ. వ్య

మనుబోలు గ్రామపంచాయతి

ప్రకటన

మనుబోలు గ్రామపంచాయతి బందెలదొడ్డిలో 15-3-73 తేది తోలబడిన దున్నపోతు ఒకటి యిప్పటివరకు వాటి అసాములు ఎవరనూ వచ్చి విడిపించుకొనియుండలేదు. కాన సదరు దున్నను 18-4-73 తేది ఉదయం 11 గంటలకు లోపల సదరు దున్న అసామి విడిపించుకొననియెడల 18-4-73 తేది ఉదయం 11 గంటలకు మనుబోలు గ్రామపంచాయతి కార్యాలయమువద్ద బహిరంగముగా వేలమువేయబడును. వేలము వివరములు ఆఫీసు పనిచేయువేళలయందు తెలిసికొనవచ్చును.

దున్నపోతుదున్న వివరములు: చివరికొమ్ములుకలిగి 2½ అడుగుల ఎత్తుగలది, మెడక్రింద తెల్లని మచ్చగలది. ఇప్పటి వరకు కడికట్టనిది.

టి. రమణయ్య,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,

మనుబోలు గ్రామపంచాయతి.

వేలం నోటీసు

ఈ దిగువ యావన్మందికి తెలియజేయడమేమనగా బాడీమాత్రమే దెబ్బతిన్న **VOLKBWAGEN (Station Wagon)** ఫారిన్ మేక్, కె. బి. హెచ్. నెం. 971-సి ను, అసిస్టెంటు కలెక్టరు, సెంట్రల్ ఎక్సైజ్, నెల్లూరు వారిచే 28-4-73 తేది ఉదయం 11 గంటలకు బహిరంగముగా వేలమువేయబడును.

ఆఫీసు పనిచేయువేళలందు పైబండిని తనిఖీ చేసుకొనవచ్చును.

— వివరములకు —

అసిస్టెంటు కలెక్టరు,

సెంట్రల్ ఎక్సైజ్ ఆఫీసు,

దర్గామిట్ట - నెల్లూరు-3.

In the Court of the District Munsif of CHITTOOR

Sc. No. 396 of 1972

Madallapalle Munuswami Chetty Son. by partner M. Kanniah Chetti —Plaintiff.

P. S. Lokanatha Reddy —Defendant.

— Notice to Defendant —

To.

P. S. Lokanadha Reddy son of Sankara Reddy, Cloth Merchant, Poonepalle. Kalavagunta P. O. Chittoor Taluk.

Please take notice that the plaintiff herein has filed the above suit for recovering Rs. 257 due to him as per your letter to him dated 14-3-70. You are required to be present in Court on 28-4-73 at 11 a.m. and put forth your defence if any on the said date failing which the matter will be decided exparte.

—N. RAMANATHA AIYAR
Counsel for Plaintiff.

సంగీత, నృత్య పోటీలు

నవ్యకళాభారతి ఆధ్వర్యాన మే నెల 7, 8 తేదీలలో పిళ్లచ సంగీత, నృత్యకళా పరిషత్ నెల్లూరులో జరుగును. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న యీ పోటీలు కర్ణాటక సంగీతం, లలితసంగీతం, భరతనాట్యం, కూచిపూడి నృత్యంలో జరుగును. వివరాలకు:

శ్రీ యం. రాజారావు,

కార్యదర్శి, నవ్యకళాభారతి,

బృందావనం - నెల్లూరు.

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

E.P. 131 of 72 O.S. 201 of 71

తులసి సుబ్బయ్య —డి హో.

కట్రా కొండయ్య వగైరా —జె.డి. లు

పై నెంబరు ఇ. పి. దావలాయి క్రింది షెడ్యూలు ఆస్తిని పైకోర్టువారియెదుట 5-6-73 తేదిన బహిరంగముగా వేలము వేయబడును.

షెడ్యూలు: 1 కందుకూరు తాలూకా ఓగూరు గ్రామంలో పట్టా నెం. 504 సర్వే నెం 351/2ఎ లో య 0-09 ట్లు ఖాళీ స్థలమునకు హద్దులు: [తూ] కట్రా సుబ్బయ్య [ద] కావడి సుబ్బయ్య [ప] రాజవీధి [ఉ] దేవస్థాన మాన్యము. వాడి క్రయం రూ. 200 లు, అమికాక్రయం రూ. 350 లు, ఈ హద్దులలోని 0-09ట్లు కాళీస్థలములో 1-వ ప్రతివాది తాలూకు సమిష్టి ⅓ వ భాగము య 0-03 ట్లు లేక 0-012 హె. Proportionate వాది క్రయం రూ. 66 లు. Proportionate అమికాక్రయం రూ. 117 లు.

2. టిటో గ్రామంలో పట్టా నెం 145 సర్వే నెం 354/ఇ య 0-70 ట్లలో య 0-05 ట్లలోని రెంటుదూలముల పూరియింటికి హద్దులు: [తూ] కట్రా కోటయ్య [ద] రాజవీధి [ప] రామచెన్నయ్య [ఉ] కట్రా రామయ్య. వాది క్రయం రూ. 200, అమికాక్రయం రూ. 357 లు యీ లోని పూరియింటిలో 1-వ ప్రతివాది తాలూకు సమిష్టి 1/3 వ భాగం. Proprortionate వాదిక్రయం రూ. 66 లు. Proportionate అమికాక్రయం రూ. 117.

—అలపాటి రాధాకృష్ణమూర్తి,

వాది అడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మత్స్యశాఖ

వేలం నోటీసు

కనిగిరి దప్పూరు రిజర్వాయరునందలి చేపలుపట్టుకొను గుత్తహక్కును, బహిరంగవేలమువేయు ప్రకటన

నెల్లూరుజిల్లా, పొదిలి తాలూకాలోని కనిగిరి, దప్పూరు రిజర్వాయరునందలి చేపలనుపట్టుకొను గుత్తహక్కును, అమ్మకమును 1882 వ ఫసలికి అనగా 1972 సంవత్సరం జూలై నెల 1-వ తేదీ నుండి 1973 సంవత్సరం జూన్ నెల 30 వ తేదీ వరకు వసూలుపాడు మత్స్యశాఖ అసిస్టెంటు డైరక్టరువారిచే, బుచ్చిరెడ్డిపాళెం డెవలప్‌మెంటు ఆఫీసులో 1973 వ సంవత్సరము ఏప్రిల్ నెల 25 తేదిన (25-3-1978) సాయంకాలం 2 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును.

వేలము పాటకు సంబంధించిన వివరములు షరతులు వగైరా అంశములను నెల్లూరు మత్స్యశాఖ అసిస్టెంటు డైరక్టరు వారి కార్యాలయములోగాని లేక వసూలు మత్స్యశాఖ అసిస్టెంటు కార్యాలయములోగాని పనిచేయు సమయమందెప్పుడైనను చదివి తెలుసుకొనవచ్చును.

పి. నరసింగరావు,

మత్స్యశాఖ అసిస్టెంటు డైరక్టరు, నెల్లూరు.

చిత్ర జగత్

కొలను బ్రహ్మానందరావు

ఒకరకంగా కొత్తతరహా చిత్రం ప్రత్యగాత్మగారి – 'స్త్రీ'

హిందీలో 'న్యూవేవ్' పేరిట చిత్రాలు వస్తున్నాయి. అందులో ఉన్న న్యూవేవ్స్ విమర్శలో గాని, 'ఎ' సర్టిఫికేట్ సంపాదించుకున్న చలనాన్ని లేకెత్తి దాయి. ప్రజలు వేలం వెర్రిగా ఎగబడుతున్నారు. ఈ న్యూవేవ్ చిత్రాల్లో ఆదర్శాన్ని అనుకరించి పారేయటం తప్పనసరి! ఏవరికి నీతి చెప్పటంతో ముగుస్తుంది.

ఇప్పుడు 'స్త్రీ' చిత్రం కూడా ఈ కోవకు చెందిందే. చంద్రకళ తల్లి, కూతురుగా నటించింది మొదటి చంద్రకళ, భాగ్యవంతుల కూతురే అయినా, తమ ఫ్యాక్టరీలో పనిచేసేవాడి కొడుకును ప్రేమిస్తుంది. భాగ్యవంతులు పేదవాడితో కాపురం చేయగా, ఆమె కూతురు, ప్రాయమ్ము మీరి, డబ్బుగల అబ్బాయితో తిరిగి, గర్భవతి అవుతుంది. ఈ విషయం తల్లి తెలుసుకుని ఆ అబ్బాయి పెళ్లి చేసుకోమని అడిగేందుకు కూతురి వెంట బెట్టుకొని వాడింటికి వస్తే వాడు తిరస్కరించగా తనపాటితో తల్లి చావటం. తర్వాత కోర్టుసీను... గర్భవతి అయిన కూతురు దక్కపోటం... యింతంతా మామూలే!

చిత్రంలో హైలైట్ – పాత 'మల్లీశ్వరి' చిత్రంలోని ఆ మంచి పాతపాట!

చంద్రకళ, కృష్ణంరాజుల నటన బాగుంది. 'స్త్రీ' ఒకరకంగా కొత్త తరహా చిత్రం. హిందీ చిత్రాల్ని చూసి ఆనందించే వారు దీన్ని చూసి ఆనందిస్తారు.

ధనమా – దైవమా?

డి.వి.ఎస్ రాజుగారు ఎన్.టి.ఆర్.తో నిర్మించిన చిత్రానికి 'ధనమా? దైవమా?' అని పేరుపెట్టారు. సి. ఎస్. రావు దర్శకత్వాన జమున నాయికగా నటించింది చిత్రంలో. స్వర్గీయ టి. వి. రాజు సంగీతాన్నందించారు.

డాక్టర్ బాబు

శోభన్‌బాబుతో 'సిసింద్రీ చిట్టిబాబు'ను నిర్మించిన తమ్మారెడ్డి కృష్ణమూర్తి, నాగేశ్వరరావుతో 'దత్తపుత్రుడు' తీసి మళ్ళీ యిప్పుడు శోభన్‌బాబుతో 'డాక్టర్ బాబు' చిత్రాన్ని తీస్తున్నారు. జయలలిత హీరోయిన్. టి.ఎల్. బాబు దర్శకుడు. సంగీతం సాలూరి రాజేశ్వరరావు.

మంచివాడు

వీనస్ కంబైన్స్ వారు నాగేశ్వరరావు, వాణిశ్రీ, కాంచనలతో తీస్తున్న చిత్రానికి 'మంచివాడు' అని పేరుపెట్టారు. వి. మధుసూదనరావు దర్శకుడు. కె. వి. మహాదేవన్ సంగీతం.

పల్లెటూరిబావ

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారు తమిళంలో విజయవంతంగా నడిచిన 'పట్టికాడా పట్టణమా?' అనే చిత్రాన్ని తెలుగులో తీస్తున్నారు. నాగేశ్వరరావు, లక్ష్మి, నాగభూషణం, రాజబాబు నటిస్తున్న ఈ చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకుడు. సంగీతం తాతినేని చలపతిరావు.

నెలరోజుల్లో 'జగమేమాయ'

'రైతుకుటుంబం' తీసిన పి. బి. సుబ్బారావు యీసారి కొత్త తరహా చిత్రాన్ని ప్రారంభించాడు. ఇది పూర్తి అవుట్‌డోర్స్‌లో తీస్తున్న చిత్రం. విజయలలిత ముఖ్యపాత్రధారిణి. నాగయ్య, రాజబాబు, విజయ కూడా నటిస్తున్నారు. మురళీమోహన్, గిరిబాబు అనే కొత్త నటులు, సునందిని అనే కొత్తనటి పరిచయం కాబోతున్నారీ చిత్రంలో. బి. శంకర్, మూర్తి దర్శకత్వాన మైసూరు రాష్ట్రంలో తయారవుతోందీ తెలుగు చిత్రం. నెలరోజుల్లో చిత్రాన్ని పూర్తిచేస్తున్నారు వీరు.

పసివానిపగ

మద్రాసు సినీ సెంటర్ వారు యంగ్ టర్క్స్ నిర్మిస్తున్న 'పసివానిపగ' రష్షెస్ చూశారు పంపిణీదారులు. తమిళడబ్బింగ్ హక్కులు ఇతరభాషల్లో చిత్రీకరణ హక్కులు అక్కడికక్కడ ప్రైరైట్ చేయమని పట్టు

–తరువాత 8వ పేజీలో

అద్భుత సృష్టి – 'తాత–మనవడు'

గ్రిద్దలూరు గోపాలరావు

కాలంతో కరిగే కొవ్వొత్తిపై కనికరం ఎవ్వరికీ వుండదు. ధనిక మనస్తత్వంలోని సిరిత్వాన్ని రంగరించి మెదడుకు పులుము కున్న వ్యక్తుల్లో మమత, మానవత మరుగున పడిపోతాయి. అనుబంధం, ఆత్మీయత అంగారిన ఆలకిలా చల్లబడుతాయి. వ్యక్తిత్వం చంపుకొని, హృదయాన్ని అమ్ముకొని భార్య బిడ్డలకు కీలుబొమ్మగా మారిన చేతలకు, అయినవారి ఆక్రోశం వినిపించదు. కలాపాలవుకవడిలో కను మూసకపోయి కాని వారి ముద్దుబిడ్డలు కలవరించే మాటలు కన్నకడపు కోతను కనిపించదు.

ఈ నగ్నసత్యాల ప్రతిరూపంగా ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ పతాకం క్రింద దర్శకుడు దాసరి నారాయణరావు 'తాత–మనవడు' చిత్రాన్ని అద్భుతంగా సృష్టించాడు. చెప్పదలచుకున్న విషయాన్ని సూటిగాను, సూక్ష్మంగాను చెప్పి వున్నత స్థాయికి చెందిన చిత్రాన్ని రూపొందించిన ఘనతను దక్కించుకున్నాడు.

యుగళగీతాల్లో ప్రేమికులవరుగులు, ముష్టియుద్ధాలు, సెక్సు యిమ్ము చూపితే గాని చిత్రాలు ప్రజాదరణకు నోచుకోవన్న కొంతమంది దర్శకుల గుడ్డి నమ్మకాన్ని ఈ చిత్రంతో దద్దుకర్రతో దెబ్బకొట్టేశాడు దాసరి నారాయణరావు. కథాబలం గల పవిత్రమైన చిత్రాలకు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ ఎక్కువగావుంటుందనే ఘాడా రుజువు చేశాడు యీ చిత్రంతో.

రంగయ్య సామాన్యమైన ఒక పల్లెటూరు రైతు. అప్పుచేసి తన కుమారుడు ఆనంద్‌కు వైద్యం చదివిస్తుంటాడు. ఆనంద్ విద్యనభ్యసిస్తూ గీత అనే ధనికుల అమ్మాయి వలలో పడతాడు. పెళ్ళి చేసుకుంటానని తన మరదలు సుగుణను మోసం చేస్తాడు. ఆ కారణంగా గీతకు, సుగుణకు యిద్దరికీ గర్భ వస్తుంది. ఆనంద్ తన తల్లిదండ్రులకు తెలియకుండా గీతను వివాహమాడుతాడు. గీతకు పేదవాళ్ళంటే చీదరింపు. ఆనంద్ వివాహసందర్భంలో అనుకోకుండా కనిపించిన ఆనంద్ తండ్రిని చూసిన గీత ఆనంద్ పేదవాడని తెలుసుకుంటుంది. మొదట్లో ఆనంద్‌ను అసహ్యించుకుంటుంది. తన తల్లిదండ్రులు చచ్చిపోయారని తనకెవ్వరూ లేరని చెప్పే పద్ధతిలో ఆనంద్‌ను మరలా ఆదరిస్తుంది గీత. అతన్ని తన చేతిలో కీలుబొమ్మగా చేసుకొని ఆడిస్తుంది. పరిస్థితుల ప్రభావంతో ఆనంద్ తల్లి సీతమ్మ, ఆనంద్ యింట్లోనే పనిమనిషిగా చేరుతుంది. అవమానాలను, అష్టకష్టాలను భరిస్తుంది సీతమ్మ. చనిపోతుంది. తల్లి శవాన్నిగూడా చూడనివ్వదు ఆనంద్‌ను అతని భార్య. ఆనంద్ కుమారుడు గిరిబాబు తండ్రి కళ్ళుతెరిపిస్తాడు. మనవడు చేసిన ఘనకార్యాన్ని తాత మెచ్చుకుంటాడు.

దాసరి నారాయణరావు వ్రాసిన యీ కథలో మంచి బలముంది, బిగువైన సన్నివేశాలున్నాయి. చిత్రంలో ప్రతి సన్నివేశము ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఆనంద్ తల్లి పనిమనిషిగా ఆనంద్ ఎదుటే అతని భార్యచేత అవమానింపబడటం, తనతల్లి తనకు తెలియనట్టుగా ఆనంద్ నటించటం, యీ సన్నివేశాలు హృదయాన్ని ద్రవింపజేస్తాయి. కళ్ళు తిరిగి పడిపోయిన తనతల్లిని భార్య ఆజ్ఞ మేరకు ఆనంద్ మోసుకపోయి యింటి వెనుక పూరిపాకలో పడెయ్యటం, తల్లి చనిపోయినప్పుడు ఆమె శవాన్నిగూడా చూడకపోవటం, తల్లిశవాన్ని పల్లకాటి మోసుకపోతుంటే, ఆనంద్ తనభార్యమె మామ షష్టిపూర్తి వైభవం జరిపిస్తూ ఆనందంలో తేలిపోవటంలాంటి ప్రేక్షకుల హృదయాలపై చెరగని ముద్రవేసే సన్నివేశాలు చిత్రంలో చాలావున్నాయి. ప్రతి సన్నివేశంలో దర్శకుడు నారాయణరావు ప్రతిభ పూర్తిగా ప్రకటమవుతాయి. పొయ్యిమీద ఎసరు పొంగటం, పొంగి చల్లారటం, హృదయం ఆవేదన చెందుతున్నప్పుడు పొయ్యిమండటంలాంటి పాత్రలకు చూపకుండావుంటే బాగుండేది.

ఆనంద్ తండ్రిగా, గిరిబాబు తాతగా యస్వీ రంగారావు నటన అపూర్వం. మనసు అంతరాంతరాల్లో చెలరేగే సంఘర్షణను సంభాషణలద్వారా కాక, ముఖకవళికల్లో అతిసూక్ష్మంగా చూపి ప్రేక్షకులను మెప్పించాడు రంగారావు. తనకి అంకితాలిచ్చి నిరూపించుకున్నాడు. తర్వాత చెప్పుకోతగినది అంజలీదేవి. తల్లి పాత్రలో ఆమె చూపిన కౌశలానికి కళాంజలి ఘటించదగినది. ఇంతవరకు హాస్యపాత్రలకే అంకితమైన రాజబాబు యిప్పుడు గంభీరమైన గిరిబాబు పాత్రకు పూర్తి న్యాయం చేకూర్చాడు. రాజబాబు మామూలు ధోరణిమార్చి అతన్ని ఒక కొత్తపాత్రలో చక్కగా మలచి మార్పు తెచ్చిన దాసరి నారాయణరావును అభినందించాలి. రాజబాబుకు దంతసంస్కారం కలిగించివుంటే బాగుండేది. అమ్ముడుపోయిన మగడుగా సత్యనారాయణ నటించాడు. పీడరుగా, మిక్కియ్యగా గుమ్మడి రాణించాడు. విజయనిర్మల రాణి పాత్రకు, సూరాలమ్మ పాత్రలో ఎక్కువ మార్కులు కొట్టేసింది. రాజసులోచన గ్లామర్ గరల్‌గా వయసు మీరిన పాత్రకు అన్నివిధాలా సరిపోయింది.

దాసరి నారాయణరావు మాటలు, ముఖ్యంగా రంగారావు పాత్రకు సంబంధించి చాలాబాగున్నాయి. రమేష్ నాయుడు సంగీతం కమ్మగావుంది. "ఈనాడే బాబా నీ పుట్టినరోజు"– నారాయణరెడ్డి వ్రాసిన యీ పాట భావంలోను, బాణీలోను చెప్పుకోతగింది.

ప్రశ్నోత్తరావళి

సాదు కృష్ణప్రసాద్ – గూడూరు
'వైకుంఠపురం' తర్వాత బాలయ్య ఏదైనా చిత్రం తీస్తున్నారా?
★ 'నేరము – శిక్ష' అనునేగా తీస్తున్నది.

ఎస్. ఎర్రంరెడ్డి – రేబాల
హిందీ సంగీతదర్శకుడు ఎస్. డి. బర్మన్‌కు మరొక సంగీత దర్శకుడు ఆర్. డి. బర్మన్ ఏమౌతాడు?
★ కుమారుడు.

ఎస్. వేణు – నెల్లూరు
'బంగారుబాబు'కు తమిళ చిత్రం ఆధారమా?
★ 'సుమతి ఎన్ సుందరి' కథకు రాజేంద్రప్రసాద్ మరికొంత కలిపారు.

మోహన్‌రెడ్డి – రేబాల
'బంగారుబాబు'లో నాగేశ్వరరావు హెలికాప్టర్ ఫైటింగులో డూప్ లేకుండానే ధైర సాహసాల్తో నటించాడని పత్రికలన్నీ వ్రాశాయి. కాని చిత్రంలో జాగ్రత్తగా చూస్తే ఆ పత్రికలు వ్రాయించింది తప్పని తేలిపోయింది. ఇలా ప్రచారం ఇవ్వడం న్యాయమా?
★ ఆకమీదటయినా తెలుసుకోండి– సినిమా పత్రికావార్త లెలాంటివో!

ఎం. తిరుపాలు – పుదూరు
'బికారి ఎవరికీ కాదు, బ్రతికించేది బడివంతులు' అని 'బడివంతులు' చిత్రం ప్రకటన. ఆ చిత్రంలో బడివంతులు ఎవర్ని బ్రతికించినట్టు? అయిన బడివంతులు కారపోతే మాత్రం కథకు నష్టమేమిటి?
★ అందులో ఒడీలేదు, పంతులూ లేడని నేనప్పుడో చెప్పాను.

ఎం.డి. ఖాదర్‌హుస్సేన్ – కావలి
1972 ఉత్తమనటుడుగా 'బడిపంతులు' చిత్రంలో నటనకు ఎన్. టి. రామారావు ఫిలిమ్‌ఫేర్ అవార్డు పొందారు. ఇది శ్రీమతి సరస్వతీబాయిగిరిగారి పుణ్యమా, లేక స్వతహాగానే ఎన్నుకోబడ్డారా?
★ 'ఫిలిమ్‌ఫేర్' అవార్డుకు శ్రీమతి గిరికి సంబంధంలేదు. 'ఫిలిమ్‌ఫేర్'వారు యిక్కడే కొంతమంది జడ్జీలను నియమిస్తారు.

ఎ. దయాకరరెడ్డి – శెహడ్‌గాం (ఎం.పి.)
లతామంగేష్కర్‌కు వివాహం కాలేదా?
★ కాలేదు.

ప్రభాకరశర్మ – ఉచ్చూరువారిపాలెం
'మనసు–మనిషి' దర్శకుడు, హీరో ఎవరు?
★ చిన్నపరెడ్డి, ఆయన తమ్ముడు ప్రకాష్ హీరో.

పి. వెంకటేశ్వరరావు – కోనసముద్రం
ఈనాటి ప్రేక్షకులు బావపదచిత్రాలను ఆదరించక పోవడానికి కారణం?
★ ప్రేక్షకుల రుచులు మారాయి. బావపదచిత్రాల్లో వెరైటీ లేకపోవడం ముఖ్యకారణం.

> **ప్రశ్నలను...**
> పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి
> **కొలను బ్రహ్మానందరావు,**
> 7–నాగేశ్వరరావు రోడ్డు,
> టి. నగర్, మద్రాసు–17.

పి. సత్యనారాయణగుప్త – కరేడు
'బంగారుబాబు' సంభాషణలు అందుబాటులోకి వచ్చిన రాజేంద్రప్రసాద్ ఇప్పుడేమంటాడు?
★ ఆయన తలచుకొంటే సంభాషణ అనిస్తాడు.

ఎ. శైలజ – ఉ. పాలెం
చంద్రకళ త్వరలో గాయనిగా పరిచయం కాబోతుందా?
★ కావచ్చు.

ప్రకాష్ – సూళ్లూరుపేట
కృష్ణ తీస్తున్న చిత్రంలో రామారావు నటిస్తున్నారా?
★ నటిస్తున్నారు.

ములుమూడి బ్రదర్స్ – నెల్లూరు
'బంగారుబాబు' బాగాలేదని అన్ని పత్రికలూ వ్రాసినా మొదటివారంలో నే 'దసరాబుల్లోడు' కన్నా ఎక్కువ ఎసూలు చేసిందే?
★ మొదటివారం కలెక్షన్స్ బాగున్నాయి. కాని మొత్తంమీద 'దసరాబుల్లోడు' కన్నా ఎక్కువ వసూలు చేయదని నా అనుమానం.

శివారెడ్డి పద్యాలు

ఆచార్య రంగ

ప్రెసిడెంటు తామ్రపత్రాన్ని దయచేసె
పిలిచి సత్కరిస్తా పెద్దజేసి
త్రిప్పికొట్టె రంగ, చెప్పలేను లేదు
అద్భుతము ప్రత్యేక ధర్మదీక్ష!

మష్టి రాగిరేకు మాకుడ్గాలొద్దు
అంతకంటె యివ్వడ గబోడు
చెడియెవడువ్వు పొమ్ము చెడగొట్టుకుంటాడు
నాకెందుకు? చెప్పవయ్య రంగ!

పలకరించలేక, ప్రాదేశపడలేక
వర్ధనంబె పోని వాప్పురాం,
తృణము పణము నీకుతోడింది దయచెయ్యి
కవిని నాకుతట్టు కట్టబెట్టు!

ఎంతమందికైన ఎన్నైన యివ్వొచ్చు
తామ్రపత్రములను తరుగురాదు,
వెండిబంగరైన వెలవాస్తి గిరిగారు!
దండికొట్టు తెచ్చి పంచిపెట్టు!

ఇందిరమ్మ వంటి యీడోదు రాబోదు
ప్రత్యేకాంధ్ర కదన పదమేను
గోదావరీరంగ! నీకొందుకొచ్చింది
పూసుకోకు పాకు పూసుకోకు!

సమ్మరానిబంట్లు

పాలికొప్పుగోడప పట్టి దులోడల
వంటబట్టకల పదులుకున్న,
తీరపాండిపేక పిరాదికోరాజా
తగులుకుంటబోల్ని తగగటలం!

చెయ్యిగలవుకుంపి తెలంగాణవిషయంలో
మనవధానా యిండ్ల మాస్ట్యాడేమ,
ఎన్నికల్లో లేవు వీమార్గాదూడాలె
కత్తినుత్తినట కాంగ్రెసంత!

సమ్మగాని బంట్లు సహజైన వీరులట్లు,
మాస్యాగూడదార్ల మైత్రివారా
కూడదమ్మవారి కులమేరు మతమేరు
అందరమ్మ! వారిమంచ లేరు!

సంగీతరచ్చేరి సాంబమూర్తి

పందలాదిగొప్ప వాగ్గేయకారుల్ని
పెదకి పట్టికొచ్చి మధురగాన
రసముతోటి మనసు రంజింపజేశాపు
శివిర! సాంబమూర్తి, భాగవతాం!

ఈవు విచ్చపెత్తి ఉల్లిపుగాలింది
కదకదపదిరిగి కాక్యవెట్టు

–తరువాత 8వ పేజీలో

పూసా రత్నార్ -

ఎక్కువ పంటనిచ్చే కొత్తరకం ఉల్లి



న్యూఢిల్లీలోని జాతీయ బీజోత్పత్తి సంస్థ వారు కూడా పూసారత్నార్ ఉల్లి బీజోత్పత్తి చేస్తున్నారు.

—ఐ. సి. ఎ. ఆర్.

'రెడ్‌గ్లాబ్' అనే అమెరికా సంకర ఉల్లిరకంనుండి పూసారత్నార్ ఎన్నుకోబడింది. పూసారత్నార్ పాయలు పెద్దవిగాను, ఆకర్షణీయమైన ముదురు ఎర్ర రంగులోనుండి వైభాగములోను కొద్దిగా లావుగా వుంటాయి.

పూసారెడ్ రకం ఉల్లిపాయలకంటె ఇవి తిక్కున పంటనిచ్చుటయేగాక, 15 రోజులు ముందుగా తయారౌతాయి. అంతే కాక నిలువచేసినప్పుకు తక్కిన రకాల కంటె పైపాయే ఉల్లిపాయలు కొంతవరకు తక్కువ. వేరువేరు రకాల ఉల్లిపాయలను మూడు మాసముల పాటు నిలువచేసి చూడగా కుళ్ళిపోవుట, ఎండిపోవుటద్వారా పూసారత్నార్ సుమారు 20 శాతము, పూసారెడ్ 25 నుండి 30 శాతము, ఏర్లీ గ్రానో 60 శాతము నష్టమైనట్లు తేలింది.

పూసారత్నార్ అనుకూల పరిస్థితులలో హెక్టారుకు 500 క్వింటాళ్ల పాయలు, 10 నుండి 12 క్వింటాళ్ల బీజోత్పత్తి ఇచ్చినట్లు అంచనా వేయబడింది. అయితే సాధారణ పరిస్థితులలో సగటున హెక్టారుకు 400 క్వింటాళ్ల వంట వండినట్లుతేలింది.

ఇతర ఉల్లి రకమును వండించుటకు అవలంబించిన వ్యవసాయ పద్ధతులే పూసారత్నార్ రకమును వండించుటకు కూడా అవలంబించవచ్చును.

ఒక ఎకరం నేలలో ఉల్లిని నాటుటకు 3 కిలోగ్రాముల బీజము సరిపోతుంది.

అనువైన నేల

నీటిపారుదల సౌకర్యము కలిగిన, సీరువడియు ఇసుక నేలలు ఉల్లిసాగుకు చాలా అనువైనవి. మొక్కలెదిగే సమయములో సమశీతలముగాను, వాతావరణము తగినంత శీతలముగాను, పాయలు తోచేసమయములో వాతావరణము కొంత ఉష్ణముగాను వుంటే మంచిదంచు పండించువారి దోహదముగా వుంటుంది.

నాటే సమయము

ఆంధ్రప్రదేశ్‌లో మే-జూన్, సెప్టెంబరు-అక్టోబరు, నవంబరు-డిసెంబరు మాసాలలో ఉల్లిని నాటుకొంటారు. వీటిలో సమశీతలముగా వుండే సెప్టెంబరు – అక్టోబరు మాసాలు, నవంబరు - డిసెంబరు మాసాలు పూసారత్నార్ రకం ఉల్లిని పండించడానికి చాలా అనుకూలమైనవి.

ఎరువులు

ఉల్లినారును నాటుటకు నేలను తయారుచేసే సమయములో హెక్టారుకు 200నుండి 300 క్వింటాళ్ల వంతున పశువుల పెరు

వైద్యులోకం

ఎరువు తప్పనిసరిగా వేయాలి. దీనితో పాటు హెక్టారుకు 30 కిలోగ్రాముల వంతున క్షారమును, పొటాష్ చేసే ఎరువులను కూడా నేలలో కలియునట్లు చేయాలి. హెక్టారుకు 70 కిలోగ్రాముల వంతున నత్రజనిచ్చే అమోనియం సల్ఫేటును సరఫరాచేయాలి.

మొత్తము రసాయనిక ఎరువులు మూడు భాగములుగాచేసి, ఒక భాగమును నాటినప్పుడు, రెండవభాగమును నాటిన 40 రోజులకు పైపాటువాతగా, మూడవభాగమును దానికి మూడువారముల తరువాత వేయుట మంచిది.

నీటి సరఫరా

నేల స్వభావమునుబట్టి సరిపడినంత వంటకు మొత్తము 12 నుండి 15 పర్యాయములు నీరు పెట్టవలసివుంటుంది. తేలిక నేలలో అంతకంటె ఎక్కువ పర్యాయములు నీరు పెట్టాలి.

ఈ వంటకు చెప్పకోతగిన చీడలు కాని, తెగుళ్ళుకాని పట్టడంలేదు.

విత్తనము దొరికేచోటు

హెడ్ ఆఫ్ది డివిజన్ ఆఫ్ ప్లాంట్ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్, ఇండియన్ అగ్రికల్చరల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, న్యూఢిల్లీ – 12

పూసా మేఘశ్యామ్ -

మేలైన తర్బూజారకం పుచ్చ



మనదేశములో మొట్టమొదటిసారిగా కర్బూజావండ్లను మొగలాయీ చక్రవర్తులు మధ్యాసియాలోని ప్రదేశాలనుండి తెప్పించారు. వివిధప్రాంతములలో వండించుటకు అనువైన అనేకకర్బూజారకాలు మనదేశములో వాడుకలో వున్నాయి. వాటిలో లక్నో సఫేదా, అల్లాహాబాద్ ఖీరా, పంజాబ్-హరియానాల కుకానా, రాజస్థాన్ బోంక్; మధ్యప్రదేశ్-నర్దా, ఆంధ్రప్రదేశ్ – ఖర్బూజారకాలు ముఖ్యమైనవి. కర్బూజావండ్లను గంగ, యమున, నర్మద, పెన్నానదుల లంకలలో ఎక్కువగా వండిస్తున్నారు.

లక్నోసఫేదా రకం కర్బూజాలో కండ తక్కువగా వుండి లోపల భాగం ఎక్కువగా వుంటుంది. దుర్గాపుర మధు (రాజస్థాన్) రకము కర్బూజా పొడవుగా వుండి, తక్కువ కండతో వుంటుంది. పంజాబ్‌కు చెందిన కుకానా రకం కర్బూజావండు తియ్యగావుండి, నోటిలో వేసుకోగానే కరిగిపోతుంది. కాని, ఈ రకం కర్బూజా దూరాలకు అలస్యముగా రవాణాచేస్తుంది. అంతేకాక, ఈ వండ్లు ఎక్కువ కాలము నిలువ వుండవు. స్వల్పమైన విత్తనములను ఎన్నుకొనకపోయినట్లయితే నికరకం వండ్లు కాస్తాయి అందుచేతనే వీటికి ఎవరూ అంత గిరాకీ లేదు.

మేలైన కర్బూజా రకములను రూపొందించుటకు న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో కృషి జరుగుతూంది. తియ్యగావుండే పంజాబ్ రకము కుకానాను, అమెరికన్‌రకం కాంటల్‌ప్ (పి.ఎమ్ ఆర్ 6) ను కలిపి ఒక కొత్తరకం కర్బూజాను రూపొందించారు. కాంటల్‌ప్ కర్బూజారకము బూడిద తెగులుకు తట్టుకొనగలదు. ఈ వండ్లను చెడిపోకుండా ఎక్కువ దూరము రవాణా చేయవచ్చును. వీటిలో కండ ఎక్కువగావుండి, గింజలు వుండే భాగాలు తక్కువగా వుంటుంది. కాని, స్థానికరకములవలె ఇది అంత రుచిగా వుండదు. అందుచేతనే ఈ రెండు రకములలోని మంచి లక్షణములను కలిపి 'పూసావర్షతి' అనే కొత్త కర్బూజారకం రూపొందించబడినది. ఈకర్బూజా పట్టు గుండ్రముగా వుంటాయి. చక్కని చారలు వుంటాయి. వీటిని సులభమైన దారులు వుంటాయి. వీటిని సులభమైన దారులు వుంటాయి. వీటిని సులభమైన దారుల

జై ఆంధ్ర డైరీ (2వ పేజీకొరవ)

శ్రీ వాసులురెడ్డి ఆంధ్రులకు సమానావకాశాలివ్వలేపోతే విడిపోవడం మంచిదన్నారు. పి. వి. కె. రావు శాసనసభను సమావేశపర్చాలన్నారు.

ఎం వ్యు. గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం ముల్కీని రద్దుచేయాలని కోరుతూ తీర్మానించింది

13 తేది:

తెలంగాణా ప్రజాసమితి ప్రత్యేక రాష్ట్రం కోరింది

14 తేది:

కాంగ్రెసు, కమ్యూనిస్టు, ఇండిపెండెంటు శాసనసభ్యులు 32 మంది వాలగు సూత్రాల ప్రణాళికను సూచించారు. బీరాల లాయర్లు కోర్టు బహిష్కరించారు.

నెల్లూరు వి. ఆర్. కాలేజి విద్యార్థులు రిలేదీక్షలకు ప్రక్రమించారు. విద్యార్థి జి. దయానందరావు నిరవధిక దీక్షకు కూర్చున్నాడు. కావలిలో ఉద్రిక్తత. విద్యార్థులు రైల్వేస్టేషన్‌మీద దాడిచేశారు. కాలేజి మూసేశారు.

15 తేది:

విజయవాడ డివిజన్లో రైళ్ళను ఆపడం ఎక్కువైనందువల్ల మరికొన్ని రైళ్ళను రద్దుచేశారు. పి. వి. వి పరిష్కారం ఇవ్వలేదు. ఆంధ్ర ఎం. పి. లు యిరవైఇద్దరు ముల్కీ రద్దు కావాలన్నారు, తెలంగాణా ఎం.పి.లో 9 మంది అమలు కావాలన్నారు. సి. పి. ఎం. నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 2:1 నిష్పత్తి సూచించాడు.

కావలి బి.డి. రిలేదీక్షలు ప్రారంభించారు.

16 తేది:

హైదరాబాద్‌లో విద్యార్థులు 'నిరసన దినం' జరిపారు ఆంధ్ర, వెంకటేశ్వర విద్యార్థుల ఆందోళనను ఉధృతం చేయదలచారు గూడూరు లాయర్లు 'కోర్టుబంద్' చేశారు.

17 తేది:

తమ విభేదాలు తొలగించుకోడానికి మరొకప్రయత్నంచేయమని ప్రధాని ఆంధ్ర తెలంగాణా నాయకులకు చెప్పింది. 300 మంది విద్యార్థులు గుంటూరు రైల్వేస్టేషన్ను స్వాధీనం చేసుకొన్నారు. వరంగల్‌లో దినపత్రికలను దగ్ధ చేశారు. నెల్లూరు ఇంజనీరింగు కాలేజి విద్యార్థులు నిరాహారదీక్ష చేస్తున్నారు.

18 తేది:

వెంకాడ గోపాలరెడ్డి ఢిల్లీనుండి వచ్చారు. మరొక 15 మంది ఎం. ఎల్. ఎ లు ఆరుసూత్ర ప్రణాళికను బలపరచారు.

19 తేది:

గుంటూరులో మొట్టమొదటి 'జై ఆంధ్ర' సమావేశం. శ్రీ వాసులురెడ్డి జెండా ఎగరేశాడు లచ్చన్న అధ్యక్షించారు.

మరొక 14 మంది ఎం. ఎల్. ఎ. లు ఆరుసూత్రాలను బలపరచారు.

20 తేది:

ఢిల్లీలో ఆంధ్ర తెలంగాణా నాయకులు ఒప్పందానికి రాలేకపోయారు. మరికొన్ని రైళ్ళు రద్దు. కోస్తాజిల్లాల్లో హర్తాళ్

21 తేది:

'ఆంధ్రాబంద్'.

పోలీసుకాల్పుల్లో తెనాలిలో ఆరుగురు, అద్దంకిలో యిద్దరు, ఒంగోలులో నలుగురు మరణించారు. ఆందోళనకారులు రైల్వేస్టేషన్లమీద దాడులు జరపడం కాల్పులకు కారణం.

సమైక్యరాష్ట్రంలోనే ముల్కీ పరిష్కారం జరుగుతుందని ప్రధాని ఆంధ్ర మంత్రులకు చెప్పింది.

హైదరాబాదు ఆఫీసుల్లోని ఆంధ్రులు ఆఫీసులు బహిష్కరించారు. నెల్లూరులో టాక్సీ, బస్సులను ఆపారు. బంద్ బాగా జరిగింది.

22 తేది:

బీరాలలో కాల్పులు; ఒకరికి గాయాలు. ప్రదర్శకులచే రైల్వేస్టేషన్ దగ్ధం

పి. వి హఠాత్తుగా ఢిల్లీనుండి తిరిగి వచ్చాడు. కేంద్ర నిర్ణయం ప్రజలకు సమ్మతంకాకపోతే పదవులకు రాజీనామా చేస్తామని ఆంధ్రమంత్రులు చవాన్‌కుచెప్పి హైదరాబాదు వచ్చారు

రాష్ట్రమంతటా ఉద్రిక్తత. ఎన్జీఓల సమ్మె.

అతిత్వరలో నిర్ణయం యిస్తామని లోక్‌సభలో ప్రధాని ప్రకటన.

23 తేది:

రాష్ట్రానికి సైన్యం తరలింపు విభజన మరికొన్ని సమస్యలకు దారితీస్తుందని ప్రధాని రాజ్యసభలో చెప్పారు.

మీర్జా విజయవాడరాక. ప్రశాంతత ఏర్పడ్డతర్వాతనే పరిష్కారం అన్నాడు.

24 తేది:

సి. ఆర్. పి ని ఉపసంహరించేది లేదన్నాడు మీర్జా హైదరాబాదులో. గుంటూరులో విద్యార్థులను కలుసుకొని ప్రశాంతత ప్రబోధించాడు. ఈ ఆందోళన స్వప్రయోజనపరుల దన్నాడు. వి. ఆర్. కాలేజి విద్యార్థి దయానందరావు అమరణ దీక్ష విరమించాడు.

25 తేది:

మీర్జా ప్రకటన సంచలనం రేకెత్తించింది. విశాల విద్యార్థి దీక్ష విరమించారు. ఎన్జీఓలు సమ్మె విరమించారు. ఎం. ఎల్. ఏ. లు వసంత నాగేశ్వరరావు, పి. వెంకటరావులు విజయవాడలో అరెస్టు చేయబడ్డారు

26 తేది:

ఆంధ్ర మంత్రులు గట్టిగా నిలబడ్డారు. రాష్ట్రమంతటా పరిస్థితి అదుపులోకి వచ్చింది.

27 తేది:

ముల్కీ రూల్సు 1980 వరకు అమలులో వుంటాయని, జంటనగరాల్లో 1977 వరకు వుంటాయని ప్రధాని ప్రకటించింది.

ఆంధ్ర మంత్రులు రాజీనామా చేయడానికి ముఖ్యమంత్రి అనుమతికోరారు. తర్వాత రాష్ట్రమంత్రివర్గం ప్రధాని ప్రకటనను ఆమోదించింది.

28 తేది:

ప్రధాని పంచసూత్రాలను ఆంధ్ర మంత్రులు ఆమోదించారు. కొన్ని రైళ్ళు నడిచాయి హైదరాబాదులోని ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగులు పంచసూత్రాలకు నిరసనగా సమ్మె చేశారు.

చెన్నారెడ్డి ప్రధాని సూత్రాన్ని విమర్శించాడు.

29 తేది:

నంగునూరు శాసనసభ్యులు పంచసూత్రాలను ఆమోదించారు.

30 తేది:

ప్రధాని పంచసూత్రాలు న్యాయంగా, ఉత్తమోత్తమంగా వున్నాయి; అంతకన్నా మించిన పరిష్కారంలేదు; దాన్ని ఆమోదించడమో, లేక తిరస్కరించి ప్రజాజీవితాన్ని అల్లకల్లోలంచేసి, వేర్పాటును కోరడమో నిర్ణయించుకోవల్సిన సమయమిది - అన్నాడు బి. వి. సుబ్బారెడ్డి.

ఉన్నమాట (3వ పేజీకొరవ)

మార్చిలో ఎంతమాత్రం నిలుపవచ్చునో పాఠకులే వూహించుకోవచ్చు. బి సి. ఎ. ఆర్., ఎఫ్. బి యు. వంటి సంస్థలు ఢిల్లీనుంచి దాదాపుగా పని చేస్తున్నాయి. అధిక వ్యవసాయానికి సంబంధించి ఎప్పటికప్పుడు వారు అందిస్తున్న వార్తలు, వివరాలు, వ్యాసాలు ఒకటో రెండో తెలుగులో వస్తున్నాయి. వాటిని చాలవరకు పత్రికలు ప్రకటిస్తున్నాయి 'ఆంధ్రా రైతు' వంటి వారపత్రికలు పొలాలను 'ఆంధ్ర లాండ్ర్'. ఒకటి పార్టీపత్రికకూడా ఎవరికి ఒకపేజీ వ్యవసాయానికి కేటాయిస్తున్నది. ఎన్ని పత్రికల్లో వ్యవసాయ ప్రచారం జరుగుతుంది? అంత ఎక్కువగా రైతాంగంలోకి పోతుంది?

అందుకే కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖవారికి నాదొక సూచన: పాడి-పంట పత్రికను రద్దుచేయండి. దాని స్థానే బి. సి. ఎ. ఆర్. వలె ఒక వార్తా సరఫరా కేంద్రాన్ని నెలకొల్పి దాని ద్వారా రాష్ట్రంలో వ్యవసాయాన్ని గూర్చి, కొత్తకొత్త పైర్లు పంటలనుగూర్చి. సేద్యపు పద్ధతులను గూర్చి, ఆయా పైర్లకు సంబంధించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో రైతుల ప్రత్యక్ష అనుభవాలను గూర్చి - ఎప్పటికప్పుడు వార్తాగా బులిటిన్లు పంపే ఏర్పాటు చేయండి; వాటిని అన్ని పత్రికలకూ అందించండి. ప్రకటించని పత్రికంటూ వుండదు. దానివల్ల ఎంత ప్రచారం జరుగుతుందో, రైతులకు ఎంత ఉపయోగంగా వుంటుందో చూడండి. వంద 'పాడి-పంట'ల వంటి పత్రికలు చేయలేనిపనిని, ఈ వార్తా సరఫరా కేంద్రం చేయగలుగుతుంది! కావలిస్తే ఒక సంవత్సరంపాటు ప్రయోగాత్మకంగా అటువంటి కేంద్రాన్ని నడిపి ప్రయత్నించండి. అయితే ఒక సలహా: ఆ విధంగా అందించే సమాచారం రైతుల అనుభవాలకు అనుగుణంగా వుండాలి; వి కెన్సస్టేషన్ అనుభవాలనో వ్యాసాలనో లాభంలేదు. ఆ సమాచారం పొలం నుండి, రైతునుండి సేకరించబడాలి!

వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యం వాస్తవిక దృష్టిగల వ్యక్తి అని ప్రతీతి. ప్రత్యక్షానుభవంతో చెప్తున్న ఈసలహాను గూర్చి వారు ఆలోచించాలి; చర్యతీసుకోవాలి!

—యధార్థవాది.

వారం...వారం... (3వ పేజీకొరవ)

నూతన వేదికను, బలమైన వేదికను, ఒక పెద్ద కార్యకర్తల ఫోరమును నిర్మిస్తాం పదండి. మీ అందరితో నానా రకాలవారు, రెండుచేతులా జవురుకుతినేవారు, మీ పేరు చెప్పుకుని మాకు నాయకులై మా చేత కోహార్లు పలికించుకుంటున్నారే, ఇదేమి ఖర్మంరాకు? దేశాన్ని దోచుకతినేవారు మీ ఛత్రఛాయలో వర్ధిల్లుతుంటే మాకుమాత్రం కీర్తికరమా?

ఇటువంటి పరిణామం ఏదో ఒకటి సంభవం కాకపోతే కాంగ్రెస్‌పార్టీ పేరు చెప్పుకుని సంచరించడం ఎవరికైనా శోభించదు. కిమ్మంచక్యానికై పూనుకోవడం అవసరం. ఈ చిన్న పోరాటము పోయిన పని విలపించకండి. పెద్ద సోషలిస్టు ఫోరమునే నిర్మించండి. కదలండి, 'పదండి ముందుకు'! 'పెంకులాలే పెకలించే'! అన్నారా?

సిక్కింలో మనవిధానం (3వ పేజీ కొరవ)

అన్నాడు అసలే మనం మేల్కొనవలసిన సమయం. నేపాళ్, సిక్కిం, భూటాన్ రాజ్యాలతో మన సంబంధాలు, వాటిపట్ల మన ప్రవర్తన కరెక్టుగా వుండకపోనా? సిక్కింలో వచ్చిన గొడవ రాకనేపోనేమో? ఇవన్నీ ఆలోచించేదెవరు? ఆలోచనాపరులేరి? ఆదార్యశ్పరలేరి. జయప్రకాశ్ నారాయణ వంటి మహనీయులను పిలిచి ఇటువంటి గొడవలలో సాయంకోరితేదోషమా?

మహోదాత్తుడు, తపస్వి సన్ముడు, ప్రతిభాశాలి, దీర్ఘదర్శి, సామ్యవాదవర్తనుడు, ఋషిపుంగవుడు అనదగిన ఆచార్య వినోబాభావేను అర్థిస్తే తన శక్తియుక్తులను 'జై జగత్' అనుకుంటూ ధారపోయరా? అడిగేవాడేడి?

ఇది మహామంతరం గంభీరంగా ఆలోచించవలసిన విషయం

చిత్రజగత్ (6వ పేజీకొరవ)

బడ్డారు చూడవచ్చిన కొందరు తమిళ చిత్రులు.

చిట్టిబాబు, నాయుడు నిర్మిస్తున్న యీ చిత్రంలో అంతటి ప్రత్యేకత ఏముందా? అంటూ వారిలో వారే తిరిగి ప్రశ్నించుకున్నారు.

ఇది కొవాయ్ చిత్రంకాదం, మాస్టర్ ప్రభాకర్ ఆ చిత్రంలో పెద్ద నటుల్నెందరి నటించకపోవడం కారణం కావచ్చు

విజయచంద్ర, విజయలలిత. ప్రభాకర రెడ్డి త్యాగరాజు, రామదాసు మొదలైనవారు నటించిన యీ చిత్రానికి కె. ఎస్. కుటుంబరావు దర్శకుడు.

శివారెడ్డిపద్యాలు (6వ పేజీకొరవ)

దక్కించుకున్నావు, పొంచి ముక్కు త్యాగయ్య
అప్పుడిచ్చినావు! తిప్పలబడి!

త్యాగబ్రహ్మము తిరుమలని
రాగాలావనమొనర్చి రాముని చరితల్
బాగ్యముగూర్చెను మొక్కెద
సాగిరి ఆ అయ్య దివ్య చరణమ్ములకున్

శ్రీ వాసవీ ఫైనాన్స్ కార్పొరేషన్

బజారువీధి – గూడూరు

ప్రమాదీచ 4-4-73 ఉగాదిన ప్రథమ డ్రా ఫలితములు

బహుమతులు:	బాండు నెం:	పేరు	బహుమతి మొత్తం
మొదటి	1445	కట్టా పెంచెలమ్మ-గూడూరు	రూ. 25,116-00
రెండవ	483	డి. సి. వెంకటసుబ్బయ్య, గూడూరు	రూ. 5,116-00
మూడవ	1010	పాటోలు సుబ్బయ్య, పెదరాజుపాళెం	రూ. 2,116-00
నాల్గవ	429	వల్లపూడి వీరరాఘవులు, వడమాలపేట	రూ. 1,116-00

5 నుండి 12 వరకు 696; 1049; 57; 298; 287; 80; 430; 725-ఒక్కొక్కరికి రూ. 316 లు.

కన్సొలేషన్ బహుమతులు: 1444; 1446; 482; 484; 1009; 1011; 428; 430 - ఒక్కొక్కరికి రూ. 116 లు.

మా ద్వితీయ క్రొత్త స్కీములో సభ్యులుగా చేరండి

మొదటి డ్రా 11-5-73 జరుపబడును.

ఈ పథకములో సభ్యులసంఖ్య 400 మంది మాత్రమే.

ప్రతి సభ్యుడు నెల 1-కి రూ. 30 లు మాత్రమే చెల్లించవలెను

ప్రతిసభ్యుడు నెల 1-కి రూ 30 ల చొప్పున 40 నెలలుమాత్రమే చెల్లించవలెను

పై ఆదాయ - పొదుపు పథకములో ప్రతినెల ఒక 'డ్రా' వుండును. డ్రా ద్వారా ప్రైజువచ్చినవారికి రూ. 1200 లు చెల్లించబడును. ప్రైజు వచ్చినవారు తర్వాతనెలలకు డబ్బుకట్టనవసరములేదు. వారు తర్వాత డ్రాలకు అర్హులుకారు. ప్రైజురాని సభ్యులకు 40 నెలల తరువాత రూ. 40 లు బోనసుతో కలిపి రూ. 1240 చెల్లించబడును.

ఈ అవకాశమును యెల్లరు వినియోగించుకొని మాతో సహకరించవలసినదిగా కోరుచున్నాము.

శ్రీ వాసవీ ఫైనాన్స్ కార్పొరేషన్ భాగస్థులు

1. మొగళ్ళూరు రామస్వామిశెట్టి
ప్రొ: M/S శ్రీ వెంకటేశ్వర ఆయిల్‌మిల్ అండ్ శ్రీ సత్యనారాయణ ఆయిల్ మిల్స్, వివేకానందరోడ్డు, గూడూరు. ఫోను:298, Resi: 598.

2. కోట్లింగాల వెంకటశేషయ్యశెట్టి
ప్రొ: M/S. [illegible] ఆయిల్ మిల్సు, [illegible]పేట, గూడూరు ఫోను: 249

3. బద్రి చినలక్ష్మయ్య.
ప్రొ: M/S శ్రీలక్ష్మి ఆయిల్ మిల్ కంపెని, దూర్జటినగర్, గూడూరు. ఫోను: 301.

4 కనమర్లపూడి చంద్రమౌళిశెట్టి,
మేనేజింగ్‌పార్ట్‌నరు: M/S శ్రీ లక్ష్మి రైస్ కో.. పొట్టి శ్రీరాములు స్ట్రీట్ గూడూరు, ఫోను: 364 పి.పి.

5, నాగసూరు పాండురంగయ్యశెట్టి
ప్రొ: శ్రీ సుధాకర్ ట్రేడింగ్ కంపెని, ఎరువులవ్యాపారం, రాజావీధి, గూడూరు

6. చదలవాడ వెంకటసుబ్బయ్య,
మేనేజింగ్ పార్ట్‌నర్: పద్మజా రైస్‌మిల్, చెన్నూరు, ఫోను: 454.

7. సొల్లేటి సుబ్బరాయలుశెట్టి.
ప్రొ: శ్రీ వెంకటేశ్వరా స్టోర్సు జనరల్ మర్చంట్సు రాజావీధి, గూడూరు. ఫోను: 519 పి. పి.

8. దోనిపర్తి వెంకటకృష్ణయ్యశెట్టి,
మేనేజింగ్‌పార్ట్‌నరు: దోనిపర్తి వెంకటకృష్ణయ్యశెట్టి అండ్ కో., బజారువీధి గూడూరు ఫోను: 20[illegible]

9. మొగిలి హైమావతి మోహన్
వైఫ్ ఆఫ్: లీలామోహన్, అద్దేపల్లి బజారువీధి, గూడూరు ఫోను: 582.

10. సోమిశెట్టి చెంచురామయ్యశెట్టి
ప్రొ: జయలక్ష్మి స్టోర్సు, రాజావీధి, గూడూరు, ఫోను: 59 పి. పి.

Edited, Printed and Published by M. Sree Ramamurthy, at the Zamin Ryot Press, 470, Tipparajuvari Street, Nellore (A. P.)